TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# శాసనసభ

తెలంగాణ

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పోలగోని రాజేష్

Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam సంపుటి : 2 సంచిక : 85 పేజీలు : 8 శనివారం 24 ఆగస్టు 2024 వెల : 4/-

రిపోర్టర్లు కావలెను...

పి.వెంకటేష్




## మంకీపాక్స్‌పై తెలంగాణ సర్కార్ అప్రమత్తం

- గాంధీ, ఫీవర్ ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డుల ఏర్పాటు
- ఎంపాక్స్ అనుమానితులను, వ్యాధి నిర్ధారణ అయిన వారికి చికిత్స అందించేందుకు అక్కడే ప్రత్యేక వార్డులు ఏర్పాటు

# టీపీసీసీ చీఫ్ ఖరారు?

- అధికారిక ప్రకటన ఎప్పుడుంటే..?
- టీపీసీసీ పగ్గాలు హైకమాండ్ ఎవరికి అప్పగించబోతోందనే అనే విషయంపై ఫుల్ క్లారిటీ
- కాంగ్రెస్‌కు కాబోయే అధ్యక్షుడు ఎవరనే దానిపై హింట్
- నూతన పీసీసీ అధ్యక్షుడిగా సీనియర్ నేత బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పేరు దాదాపు ఖరారు
- శనివారం సాయంత్రంలోపు ప్రకటన ఉంటుందని విశ్వసనీయ వర్గాల సమాచారం



హైదరాబాద్

తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎవరు..? రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి.. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ పదవీకాలం అయిపోయినంత వరకూ నడిచిన.. ఇంకా నడుస్తున్న ఏకైక చర్చ. ఒకరా ఇద్దరా ఎంతో మంది పేర్లు తెరపైకి వచ్చాయ్..! అదిగో అధికారిక ప్రకటన వచ్చేస్తోంది.. ఇదిగో ఈయనే కన్ఫామ్ అయ్యారని లెక్కలేనన్ని వార్తలు.. అంతకుమించి పుకార్లు షికార్లు చేశాయ్..! ఆశావహులు అయితే ఈసారైనా అదృష్టం వరించకపోదా..? అని వేయి కళ్లతో ఎదురుచూస్తున్న పరిస్థితి. సరిగ్గా ఈ క్రమంలోనే టీపీసీసీ పగ్గాలు హైకమాండ్ ఎవరికి అప్పగించబోతోందనే అనే విషయంపై ఫుల్ క్లారిటీ ఇచ్చేసింది. కాంగ్రెస్‌కు కాబోయే అధ్యక్షుడు ఎవరనే దానిపై హింట్ ఇచ్చేసింది..! తెలంగాణ నూతన పీసీసీ అధ్యక్షుడిగా సీనియర్ నేత బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పేరు దాదాపు - మిగతా3లో



## కాంగ్రెస్ మరోసారి తన కుటిల ఉద్దేశాలను బయటపెట్టింది

- జమ్ము కశ్మీర్‌లో ఆ పార్టీతో కాంగ్రెస్ పొత్తు...
- రాహుల్ గాంధీకి 10 ప్రశ్నలు సంధించిన అమిత్ షా
- కాంగ్రెస్ అధికార దాహంతో దేశ సమైక్యతను, భద్రతను పణంగా పెడుతోందని ఆరోపణ
- అబ్దుల్లా కుటుంబానికి చెందిన పార్టీతో పొతతు ద్వారా కుటిల ఉద్దేశాలను బయటపెట్టిందని విమర్శ
- ఎక్స్ వేదికగా 10 ప్రశ్నలను సంధించిన అమిత్ షా



## తైవాన్ చుట్టూ ఉచ్చు బిగిస్తున్న చైనా..

- 41 యుద్ధ విమానాలు, నౌకల మోహరింపు
- చైనా-తైవాన్ మధ్య మళ్లీ ఉద్రిక్తతలు
- చైనా విమానాలు తమ మధ్యస్థ రేఖను ఉల్లంఘించాయన్న తైవాన్ రక్షణమంత్రిత్వశాఖ
- అప్రమత్తమైన తైవాన్ సాయుధ దళాలు

# రుణమాఫీ సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు

- రుణమాఫీ పథకం-2024పై మంత్రి తుమ్మల సమీక్ష
- రూ.2లక్షలలోపు కుటుంబ నిర్ధారణ లేని 4,24,873 ఖాతాదారుల సమాచారాన్ని సేకరించేందుకు వీలుగా కొత్త యాప్
- వ్యవసాయాధికారులు స్వయంగా రైతుల ఇళ్లకు వెళ్లిగాని లేదా రైతు వేదికలు, కార్యాలయాల్లో అందుబాటులో ఉండి వారి ఫిర్యాదులు స్వీకరించాలి
- వివరాలు తప్పుగా నమోదైన 1,44,545 ఖాతాలకు సంబంధించి ఇప్పటికే 41,322అకౌంట్లు సరి చేసినట్లు వెల్లడి

హైదరాబాద్

రైతు రుణమాఫీ చేయడంలో క్షేత్రస్థాయిలో తలెత్తిన సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తుమ్మల వెల్లడించారు. ఈ మేరకు రుణమాఫీ పథకం-2024పై అధికారులతో మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ సమస్యలు పరిష్కరించే దిశగా చేపట్టిన చర్యలను మంత్రి తుమ్మల అధికారులను అడిగి తెలుసుకున్నారు. రూ.2లక్షలలోపు కుటుంబ నిర్ధారణ లేని 4,24,873 ఖాతాదారుల సమాచారాన్ని సేకరించేందుకు వీలుగా కొత్త యాప్ తీసుకువచ్చినట్లు మంత్రి తెలిపారు. వ్యవసాయాధికారులు స్వయంగా రైతుల ఇళ్లకు వెళ్లిగాని లేదా రైతు వేదికలు, కార్యాలయాల్లో అందుబాటులో ఉండి - మిగతా3లో





## మా సహనాన్ని పరీక్షిస్తే.. చర్యకు ప్రతిచర్య తప్పదు

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించిన కేటీఆర్
- పోలీసు నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ నాయకుల రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు
- శాంతియుతంగా మేము నిరసన తెలుపాలని భావించాం
- అందుకే ఎలాంటి ప్రతిఘటనకు పాల్పడలేదు
- పోలీసులే మా నిరసన దీక్షకు సంబంధించిన టెంట్ కూల్చేయటం ఆశ్చర్యం కలిగించింది


హైదరాబాద్

మా సహనాన్ని పరీక్షిస్తే.. చర్యకు ప్రతిచర్య తప్పదు అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని కేటీఆర్ - మిగతా3లో

# నిధులు ఇవ్వండి

- తెలంగాణలో క్రీడల అభివృద్ధిపై కేంద్రమంత్రితో రేవంత్ భేటీ..
- జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు తెలంగాణలో ఉన్నాయి
- యువత క్రీడా నైపుణ్యాల్ని వెలికితీసేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి
- ఖేలో ఇండియా పథకం కింద విడుదల చేసే నిధుల మొత్తాన్ని తెలంగాణకు పెంచాలి





ఢిల్లీ


ఒలింపిక్స్, ఆసియన్, కామన్‌వెల్త్ గేమ్స్ వంటి జాతీయ, అంతర్జాతీయ క్రీడలు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర క్రీడల శాఖ మంత్రి మనుసుఖ్ మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు హైదరాబాద్‌ను వేదిక చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్రమంత్రి మనుసుఖ్ మాండవీయాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి సీఎం భేటీ అయ్యారు. అన్నీ మౌలిక సదుపాయాలు ఉన్నాయి.. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు తెలంగాణలో ఉన్నాయని కేంద్ర మంత్రి మాండవీయకు తెలిపారు. హైదరాబాద్‌లోని స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల్లో - మిగతా3లో

# మారతారన్ననమ్మకం లేదు...
# విడిగానే ఉండండన్న సుప్రీం



**న్యూఢిల్లీ :** పెళ్లి చేసుకున్న కలిసి ఉండకపోతే ఆ వివాహానికి అర్థం ఉండదు. పెళ్లి అయిన తర్వాత రోజే పెళ్లి కూతురు అత్తగారి ఇంటి నుంచి వెళ్లిపోయి... లేనిపోని గొడవలకు దిగితే ఇక ఆ పెళ్లి నరకమే. చివరికి విడాకులకూ అంగీకరించకపోతే.. ఆ భర్త పడే బాధ వర్ణనాతీతం. ఇలాంటి భర్తకు సుప్రీంకోర్టు గుడ్ న్యూస్ చెప్పింది. వెంటనే విడాకులు మంజూరు చేసింది. యూపీలోని మీరట్‌కు చెందిన ఇద్దరు డాక్టర్లకు 22 ఏళ్ల కిందట పెళ్లి అయింది. కానీ భార్యకు అత్తగారింట్లో ఏదో నచ్చలేదు. అందుకే తర్వాత రోజే పుట్టింటికి వెళ్లిపోయారు. అనేక సార్లు పెద్దలు చర్చలు జరిపితే అతి కష్టం మీద 23 రోజులు మాత్రమే కలిసున్నారు. అది కూడా వరుసగా కాదు. రాజీ చేసినప్పుడే ఇలా కలిసి ఉన్నారు.. తర్వాత ఒకటి రెండు రోజులకే ఆ భార్య వెళ్లిపోయేది. ఈ క్రమంలో అనేక వివాదాలు కూడా వచ్చాయి. భార్యభర్తలు ఇద్దరూ పరస్పరం కేసులు కూడా పెట్టుకున్నారు. భార్య గృహహింస కేసు పెట్టడంతో భర్తతో పాటు అతని తల్లిదండ్రులు కూడా జైలుకు వెళ్లివచ్చారు. ఇదంతా ఎందుకని ఆ భర్త విడాకుల కోసం కోర్టుకు వెళ్లాడు. 2006లో మీరట్ కోర్టు విడాకులు మంజూరు చేసింది. అయితే ఆ భార్య మాత్రం నిన్ను వదలని నీడని నేనే అంటూ.. విడాకుల డిక్రీని రద్దు చేయాలని అలహాబాద్ హైకోర్టుకు వెళ్లింది. 2019లో అలహాబాద్ హైకోర్టు .. మీరట్ కోర్టు మంజూరు చేసిన విడాకులను క్యాన్సిల్ చేసింది. దీంతో కాపురానికి రాని భార్య.. విడాకులు కూడా ఇవ్వకుండా వేధిస్తోందని.. ఆ భర్త సుప్రీంకోర్టుకు వెళ్లాడు. సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ ను జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ చంద్రశర్మ బెంచ్ విచారణ జరిపింది. గత ఇరవై రెండేళ్ల కాలంలో మొత్తంగా 23 రోజులు మాత్రమే కలిసున్నారని.. మరో ఇరవై రోజులు కోర్టు ఆదేశాలతో కలిసి ఉన్నట్లుగా చెప్పారని.. ఎలా చూసినా మొత్తంగా 22 ఏళ్ల కాలంలో 43 రోజులు మాత్రమే కలిసి ఉన్నారని ఇక ఈ వివాహానికి అర్థం ఏముందని ధర్మాసనం ప్రశ్నించింది. అదే సమయంలో తనకు విడాకులు వద్దని ఇప్పటికైనా కలిసి ఉంటామని ఆ భార్య చెప్పినా ధర్మాసనం అంగీకరించలేదు. ఆమె ఇప్పటి వరకూ ప్రవర్తన ప్రకారం చూస్తే నమ్మశక్యంగా లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. గతంలో దిగువ కోర్టులు ఇలా వారిని కలిపేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని గుర్తు చేశారు. అదే సమయంలో ఇప్పుడు ఇద్దరూ యాభైల్లోకి వచ్చారని ఇప్పుడైనా వారి జీవితాలు వారు స్వతంత్రంగా గడపుకోనివ్వాలన్నారు. పెళ్లి చేసుకుంది గొడవ పడటానికే అన్నట్లుగా ఇరవై రెండేళ్ల పాటు లేనిపోని కేసులతో కాలక్షేపం చేసిన ఈ జంటకు విడాకులు మంజూరు చేయడమే కాకుండా.. ఎవరూ ఎవరికీ అలిమోని చెల్లించాల్సిన పని లేదని స్పష్టం చేసింది. ఇద్దరూ డాక్టర్లుగా పని చేస్తున్నారని వారు జీవించడానికి అవసరమైన ఆదాయం ఉందని స్పష్టం చేశారు.

# ఐదోసారి జెన్నీఫర్ లోపేజ్ విడాకులు



**న్యూయార్క్ :** హాలీవుడ్ జంట బెన్ అఫ్లెక్స్–జెన్నీఫర్ లోపేజ్ విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. రెండేళ్ల వివాహ బంధానికి వారు ముగింపు పలకబోతున్నారు. లాస్ ఏంజెల్స్ లోని కౌంటీ న్యాయస్థానంలో వారు విడాకుల దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు జెన్నిఫర్ ఈ పిటిషన్ ను దాఖలు చేసింది. కాగా వీరిద్దరూ లాస్ వెగాస్ లో 2022లో వివాహం చేసుకున్నారు. వీరిద్దరికి 2002 నుంచి పరిచయం ఉంది. తర్వాత 20 ఏండ్లకు వీరు పెండ్లి ద్వారా ఏకమయ్యారు. ఇక జెన్నిఫర్ ఇలా బ్రేకప్ చెప్పడం ఇది ఐదోసారి. బెన్ కు ఇది మూడోసారి. జెన్నిఫర్ గతంలో ఓజానీ, మార్క్ అంథోని, క్రిస్ జూడ్ తో బ్రేకప్ చెప్పింది. ఇక బెన్ తో ఇది రెండోసారి. అయితే ప్రస్తుతం విడాకుల కోసం జెన్నీ కోర్టుకు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. రెండేళ్ల దాంపత్య జీవితానికి జెన్నీ, బెన్ జంట ఇక ముగింపు పలికినట్లేనని అభిమానులు బాధ పడుతున్నారు. కొంతకాలంగా వీరిద్దరి మధ్య సఖ్యత లేదని సన్నిహితులు చెబుతున్నారు. వీరు విడాకులు ఖాయమని ప్రచారం జరిగింది. దీనిని నిజం చేస్తూ జెన్నిఫర్ కోర్టులో విడాకుల పిటిషన్ వేసింది. లాస్ ఏంజిల్స్ కోర్టులో దంపతులిద్దరూ తమ ఆర్థిక సమాచారాన్ని వెల్లడించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆదాయం, ఖర్చులు, ఆస్తులు, రుణాల వివరాలు పూర్తిగా ఇవ్వాల్సి ఉంటుంది. తుది తీర్పు వెల్లడించేలోగా ఈ వివరాలు కోర్టులో సబ్ మిట్ చేయాలి. కాగా భర్త బెన్ నుంచి జెన్ని పెద్ద ఎత్తున భరణం డిమాండ్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా, 150 మిలియన్ డాలర్ల ఆస్తిలో సగం వాటా కావాలని జెన్నిఫర్ అడుగుతున్నట్లు ఒక వార్తపత్రిక కథనం ప్రచురించింది. ప్రస్తుతం ఈ జంట బెవర్లీ హిల్స్ లోని ఖరీదైన బంగ్లా లో ఉంటున్నారు. ఇక ఇప్పుడు ఈ భవనాన్ని కూడా విక్రయిస్తున్నట్లు సమాచారం.జెన్నిఫర్ లోపేజ్ ఆస్తి 400 మిలియన్ డాలర్ల పైనే ఉంటుందని సమాచారం. ఇండియా కరెన్సీ ప్రకారం దీని విలువ రూ. 3వేల కోట్ల పైమాటే. అయితే వివాహం అనంతరం జెన్ని ఆస్తి కొంత తగ్గినట్లు తెలుస్తున్నది. గతంలో మార్క్ అంథోనీని వివాహం చేసుకున్న జెన్నీ కవల పిల్లలకు జన్మనిచ్చింది.మొత్తంగా జెన్నీ కోరికకు బెన్ ఒప్పుకుంటే, 900 కోట్లకు పైగా భరణం దక్కుతుంది. అయితే కుర్రకారు కలలరాణి అయిన జెన్నిఫర్ లోపేజ్ విడాకుల అంశం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది.బెన్ అప్లెక్స్, జెన్నిఫర్ లోపెజ్ కలిసి రెండు సినిమాల్లో నటించారు. 2003లో వీరిద్ధరూ కలిసి రోమాంటిక్ చిత్రం గిగ్లి లో కనువిందు చేశారు. 2004లో కెవిన్ స్మిత్ కామెడీ సినిమా జెర్సీలో జంటగా కనిపించారు. 2002 నుంచి 2004 వరకు ఇద్దరూ డేటింగ్ చేశారు. కాగా, జెన్నీ,బెన్ రెండు సార్లు పెండ్లి చేసుకున్నారు.మొదటగా 2022లో లాస్ వెగాస్ లో మొదటి వివాహం , 2022లో ఆగస్టు లో జార్జియా లో వివాహం చేసుకున్నారు. బెన్ వ్యవహార శైలి వల్లే జెన్నిఫర్ విడాకులు తీసుకోవాలని అనుకుంటున్నట్లు ఆమె సన్నిహితులు చెబుతున్నారు. కలిసి ఉండేందుకు ప్రయత్నించినా. బెన్ మాత్రం తన తీరు మార్చుకోలేదని సమాచారం. ఇక తమ పిల్లలకు ఉజ్వల భవిష్యత్ ఇవ్వాలని మాత్రం ఇద్దరూ ఆలోచిస్తున్నారట.

# ఆ ఒక్క విలేజ్ డిపాజిట్లు 7 వేల కోట్లు




**గాంధీనగర్ :** గ్రామాలు అనగానే.. చాలా వరకు రైతులు, కూలీలు, పేద ప్రజలు గుర్తొస్తారు. కాకపోతే గ్రామీణులు అమాయకంగా ఉంటారు. కల్లాకపటం తెలియదు. మోసాలు తెలియవు. ప్రపంచంలో అంత్యంత సంపన్న వ్యక్తులు, దేశాలు, నగరాల గురించి మీరు వినే ఉంటారు. మరి సంపన్న గ్రామం గురించి మీరెప్పుడైనా విన్నారా? అవును మీరు విన్నది నిజమే. మనదేశంలోని ఓ రాష్ట్రానికి చెందిన గ్రామం ఆసియాలోని అత్యంత సంపన్న గ్రామంగా అవతరించింది. భారత్‌లో వ్యాపారులు అనగానే గుర్తొచ్చేది గుజరాతీలు. వీరిని మించిన వ్యాపారులు ఎక్కడా లేరన్న అభిప్రాయం ఉంది. వీరు మన దేశంతోపాటు ప్రపంచ వ్యాపారం రంగంలో వీరే అగ్రస్థానంలో ఉంటారు. తాజాగా గుజరాత్ రాష్ట్రం, కఛ్ జిల్లా, భుజ్ తాలూకాలో మధాపర్ గ్రామం మొత్తం ఆసియాలోనే అత్యంత సంపన్న గ్రామంగా ప్రసిద్ధి చెందింది. ఈ గ్రామ వాసుల డిపాజిట్లు మొత్తం రూ.7 వేల కోట్లకు పైమాటే. గణాంకాల ప్రకారం.. మధాపర్ జనాభా 2,011లో 17,000 నుంచి?దాదాపు 32,000గా ఉంది. ఈ ఊరిలోనే హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్‌బీఐ, పీఎన్‌బీ, యాక్సిస్ బ్యాంకు, ఐసీఐసీఐ, యూనియన్ బ్యాంకు బ్రాంచిలతోపాటు ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు మొత్తం 17 వరకు ఉన్నాయి. అయినా ఇతర బ్యాంకులు సైతం ఈ ఊరిలో తమ బ్రాంచీలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు.మధాపర్ సంపన్న గ్రామంగా అవతరించడానికి ఎస్ఆర్ఎల్ కారణమని తెలుస్తోంది. విదేశాల్లో నివసిస్తున్న ఆ ఊరి ప్రజలు గ్రామంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న బ్యాంకుల్లో ఏటా కోట్ల మొత్తంలో డబ్బులు డిపాజిట్లు చేస్తుంటారు. విదేశాల్లో ఎక్కువగా ఆఫ్రికన్ దేశాల్లో నివసిస్తున్నారు. సెంట్రల్ ఆఫ్రికాలోని నిర్మాణ వ్యాపార రంగాల్లో గుజరాతీలు ఆధిపత్యం చెలాయిస్తున్నారు. ఈ ఊరిలో మిగిలిన వారు యూకే, ఆస్ట్రేలియా, అమెరికా, న్యూజిలాండ్‌లో నివసిస్తున్నారు. చాలా మంది గ్రామస్తులు విదేశాలలో నివసిస్తున్నారు. పని చేస్తున్నప్పటికీ, వారు తమ గ్రామ అభివృద్ధికి అండగా నిలుస్తున్నారు. వారు నివసించే ప్రదేశంలో కాకుండా మధాపర్ గ్రామంలో ఉన్న బ్యాంకుల్లో డబ్బును డిపాజిట్ చేసేందుకు ఇష్టపడతారని జిల్లా పంచాయతీ మాజీ అధ్యక్షుడు పరుల్బెన్ కారా తెలిపారు.మధాపర్ గ్రామంలోని జాతీయ బ్యాంకు స్థానిక బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ భారీగా డిపాజిట్లు రావడంతో అభివృద్ధి చెందుతుందన్నారు. నీరు, పారిశుధ్యం, రహదారి వంటి అన్ని ప్రాథమిక సౌకర్యాలు ఉన్నాయి. బంగ్లాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, సరస్సులు, దేవాలయాలు ఉన్నాయని మేనేజర్ చెప్పారు.

## కాంగ్రెస్ మరోసారి తన కుటిల ఉద్దేశాలను బయటపెట్టింది



జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవడంపై కేంద్రమంత్రి అమిత్ షా మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికార దాహంతో పదేపదే దేశ సమైక్యత, భద్రతను పణంగా పెడుతోందని ఆరోపించారు. జమ్ము కశ్మీర్‌లో అబ్దుల్లా కుటుంబానికి చెందిన ఎన్సీ పార్టీతో పొత్తు పెట్టుకోవడం ద్వారా కాంగ్రెస్ మరోసారి తన కుటిల ఉద్దేశాలను బయటపెట్టిందన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. నేషనల్ కాన్ఫరెన్స్ మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాల దృష్ట్యా, కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ ముఖ్యనేత రాహుల్ గాంధీకి తాను 10 ప్రశ్నలు సంధిస్తున్నానన్నారు.

1. జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక జెండాపై నేషనల్ కాన్ఫరెన్స్ వాగ్దానానికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుందా?
2. ఆర్టికల్ 370, 35%ూ%లను పునరుద్ధరించే జేకేఎన్‌సీ నిర్ణయానికి రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందా? తద్వారా జమ్ము కాశ్మీర్‌లో తిరిగి అశాంతి, ఉగ్రవాద యుగంలోకి నెట్టివేయాలనుకుంటుందా?
3. కశ్మీర్ యువతతో కాకుండా పాకిస్థాన్‌తో చర్చలు జరపడం ద్వారా మళ్లీ వేర్పాటువాదాన్ని ప్రోత్సహించడాన్ని కాంగ్రెస్ సమర్థిస్తుందా?
4. పాకిస్థాన్‌తో 'ఎల్ఓసీ ట్రేడ్' ప్రారంభించాలని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది... తద్వారా సరిహద్దు వెంబడి ఉగ్రవాదాన్ని పెంచి పోషించాలనే నేషనల్ కాన్ఫరెన్స్ నిర్ణయానికి కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ మద్దతు ఇస్తున్నారా?
5. తీవ్రవాదం, రాళ్లతో దాడికి పాల్పడిన వారి బంధువులను ప్రభుత్వ ఉద్యోగాల్లోకి తిరిగి చేర్చుకోవడానికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుందా?
6. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ వ్యతిరేక వైఖరిని ఇండియా కూటమి బట్టబయలు చేసింది. దళితులు, గుజ్జర్లు, బకర్వాల్, పహాడీ వర్గాలకు రిజర్వేషన్లు రద్దు చేస్తామని, తద్వారా వారికి అన్యాయం చేస్తామని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ చెబుతోంది. అలాంటి పార్టీకి కాంగ్రెస్ మద్దతు ఇస్తోందా? 7. 'శంకరాచార్య కొండ'ను 'తఖ్త్–ఎ–సులేమాన్'గా, 'హరి కొండ'ను 'కోహ్–ఎ–మారన్'గా పిలవాలని కాంగ్రెస్ కోరుకుంటుందా?
8. జమ్ము కశ్మీర్ ఆర్థిక వ్యవస్థను తిరిగి అవినీతిలోకి నెట్టి... పాకిస్థాన్ మద్దతు కలిగిన కుటుంబాలకు పాలనా బాధ్యతలను అప్పగించే రాజకీయాలకు కాంగ్రెస్ మద్దతు ఇస్తుందా?
9. జమ్ము, కశ్మీర్ లోయ మధ్య వివక్ష రాజకీయాలకు పాల్పడుతున్న జేకేఎన్‌సీకి కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందా?
10. కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి దిశగా నేషనల్ కాన్ఫరెన్స్ విభజన రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ మద్దతు ఇస్తున్నారా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.

## తైవాన్ చుట్టూ ఉచ్చు బిగిస్తున్న చైనా..

తాజా పరిణామాలు చూస్తుంటే తైవాన్ చుట్టూ చైనా మరింతగా ఉచ్చు బిగిస్తున్నట్టుగా ఉంది. తమ భూభాగానికి సమీపంలో 41 చైనా యుద్ధ విమానాలు, ఏడు నౌకలను గుర్తించినట్టు తైవాన్ రక్షణ మంత్రిత్వాశాఖ తెలిపింది. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను ఇది మరింత పెంచింది. చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్‌ఏ), పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీ (పీఎల్‌ఏఎన్) తమ దేశం చుట్టూ మోహరించి ఉన్నట్టు పేర్కొన్న తైవాన్ రక్షణశాఖ.. 32 విమానాలు సున్నితమైన మధ్యస్థ రేఖను దాటి తమ ఈస్టర్న్ ఎయిర్ డిఫెన్స్ ఐడెంటిఫికేషన్ జోన్‌లోకి ప్రవేశించినట్టు పేర్కొంది. దీంతో అప్రమత్తమైన తైవాన్ సాయుధ దళాలు దీనిని నిశితంగా గమనిస్తున్నాయి. తమ గగన తలాన్ని కాపాడుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాయి. పీఎల్‌ఏకు చెందిన 8 విమానాలు, ఆరు నౌకలను తమ భూభాగ సమీపంలో తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ నిన్ననే గుర్తించింది. ఈ ఉదయం మరిన్ని విమానాలు, నౌకలు కనిపించడంతో అప్రమత్తమైంది. విమానాల్లో మూడు సున్నితమైన మధ్యస్థ రేఖను ఉల్లంఘించినట్టు తైవాన్ ఆరోపించింది. తైవాన్‌ను స్వతంత్ర దేశంగా అంగీకరించేందుకు ఇష్టపడని చైనా దానిపై కన్నేయడంతో తరచూ ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొంటూనే ఉన్నాయి. దీనికితోడు తైవాన్‌కు అమెరికా అండగా ఉండడం కూడా చైనాకు కంటగింపుగా ఉంది. ఈ నేపథ్యంలో తరచూ తైవాన్‌పై దండెత్తేందుకు ప్రయత్నిస్తూ ఉంది.

## శక్తిదాస్... శక్తి మంతుడే



**ముంబై :** ప్రపంచంలోని టాప్ సెంట్రల్ బ్యాంకుల్లో భారత దేశపు రిజర్వ్ బ్యాంక్ వరుసగా రెండోసారి "ఏ+" ర్యాంక్ సాధించింది. ఈ టాప్ ప్రపంచంలోని మూడు బ్యాంకులకు మాత్రమే ఈ సంవత్సరం లభించడం విశేషం. అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మెగజీన్ ప్రచురించిన రిపోర్ట్ ప్రకారం.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డెన్మార్క్ కు చెందిన యూరోపియన్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్, స్విట్జార్ ల్యాండ్ కు చెందిన స్విస్ నేషనల్ బ్యాంక్ "ఏ+" ర్యాంక్ సాధించాయి. భారత్ కు ఈ టాప్ ర్యాంక్ రావడం ఇది వరుసగా రెండోసారి. గ్లోబల్ ఫైనాన్స్ మెగజీన్ ప్రచురించిన రిపోర్ట్ లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గవర్నర్ శక్తికాంతా దాస్ తీసుకున్న కీలక నిర్ణయాల వల్లే ఈ టాప్ ర్యాంక్ సాధ్యమైందని ప్రశంసించింది. భారత దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం, ఆర్థికంగా దేశం అభివృద్ధి చెందడం, ఇండియన్ కరెన్సీ, వడ్డీ రేట్లు స్థిరంగా ఉండడానికి ఆర్‌బిఐ) గవర్నర్ శక్తికాంతా దాస్ వ్యూహాలు కీలక పాత్ర పోషించాయని రిపోర్ట్ పేర్కొంది.

**"ఏ+" ర్యాంక్ సాధించిడానికి నియమాలు ఇవే**

గ్లోబల్ ఫైనాన్స్ మేగజీన్ సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్స్ నియమాల ప్రకారం.. ప్రతీ దేశ కేంద్ర బ్యాంకుల గవర్నర్లకు "ఏ" నుంచి "ఎఫ్" వరకు ర్యాంక్ కేటాయిస్తారు. ముఖ్యంగా దేశంలో పెరుగుతున్న నిత్యావసరాల ఖర్చులు అదుపుచేయడానికి ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడం, ఆర్థిక పురోగతి సాధించడానికి కొత్త ఆర్థిక పాలసీలు రూపొందించడం, అంతర్జాతీయ మార్కెట్లకు అనుగుణంగా కరెన్సీని స్థిరంగా ఉంచడం, వడ్డీ రేట్లు నియంత్రించడం? ఈ బాధ్యతలన్నీ విజయవంతంగా నిర్వహించగలగాలి. అయితే ఈ పనులన్నీ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంతా దాస్.. సమర్థవంతంగా నిర్విహించారు. పైగా ఆశించిన స్థాయ కంటే మెరుగైన ఫలితాలు సాధించారు.ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతా దాస్ ని గ్లోబల్ ఫైనాన్స్ మేగజీన్ ప్రశంసిస్తూ.. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలో విపరీతంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు శక్తి కాంతా దాస్ ప్రభావవంతమైన ఆర్థిక పాలసీలు రూపొందించి.. మంచి ఫలితాలు రాబట్టారని తెలిపింది.గ్లోబల్ ఫైనాన్స్ మేగజీన్ 1994 నుంచి ప్రపంచ దేశాల కేంద్ర బ్యాంకుల గవర్నర్లకు ర్యాంకులు కేటాయిస్తూ ప్రతీ సంవత్సరం రిపోర్ట్ జారీ చేస్తోంది. దేశంలో ఆర్థికంగా అద్భుతమైన ఫలితాలు సాధించిన బ్యాంకర్లకు గౌరవంగా ఈ రిపోర్ట్ ప్రచురిస్తుంది.అయితే భారత దేశ ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతా దాస్ తో పాటు యూరోపియన్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ క్రిస్టియన్ కెట్టెల్ థామ్ సెన్, స్విట్జార్ ల్యాండ్ కు చెందిన స్విస్ నేషనల్ బ్యాంక్ చైర్మెన్ థామస్ జోర్డాన్ ని కూడా టాప్ ర్యాంకులు కేటాయించింది. క్రిస్టియన్ కెట్టెల్ థామ్‌సెన్ డెన్మార్క్ ప్రభుత్వంలో పలు పదువుల బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన డెన్మార్క్ ప్రధాన మంత్రి, ఆర్థిక శాఖకు పర్మనెంట్ సెక్రటరీగా కూడా పనిచేస్తున్నారు. అలా స్విస్ నేషనల్ బ్యాంక్ చైర్మాన్ థామస్ జోర్డాన్ కూడా ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ లావాదేవీల బ్యాంకులలో కీలక పదవులలో ఉన్నారు.

# మా సహనాన్ని పరీక్షిస్తే..
# చర్యకు ప్రతిచర్య తప్పదు..

-మొదటిపేజీ తరువాయి

సూచించారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల దాడులు, పోలీసు నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్ర డీజీపీని కేటీఆర్, సీనియర్ నాయకులు కలిసి ఫిర్యాదు చేశారు.
ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నిన్న ఒక్క రోజే రెండు ఉదంతాలు చోటు చేసుకున్నాయి. వాటికి సంబంధించి ఆధారాలతో సహా డీజీపీకి ఫిర్యాదు చేశాం. విద్యార్థి నాయకుడు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా తిరుమలగిరిలో రైతు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టాం. 50 మంది కాంగ్రెస్ గుండాలు, తాగిన మత్తులో ఆకస్మికంగా రాళ్లు, గుడ్లు, సుతిలి బాంబులతో దాడి చేశారు. మా వాళ్లు తిరగబడి ఉంటే ఆ 50 మంది కాంగ్రెస్ మూకలు ఒక్కరు కూడా మిగిలేవారు కాదు. కానీ శాంతియుతంగా మేము నిరసన తెలుపాలని భావించాం. అందుకే ఎలాంటి ప్రతిఘటనకు పాల్పడలేదు. పోలీసులే మా నిరసన దీక్షకు సంబంధించిన టెంట్ కూల్చేయటం ఆశ్చర్యం కలిగించింది అని కేటీఆర్ తెలిపారు.



**ఆ ఆడబిడ్డలు ఏం తప్పు చేశారు?**

నిన్న ఇద్దరు మహిళ జర్నలిస్టులు సీఎం సొంత ఊరు కొండారెడ్డిపల్లికి పోయారు. వాళ్ల మీద కాంగ్రెస్ గుండాలు అసభ్యకరంగా దాడి చేశారు. వాళ్లేమైనా ముఖ్యమంత్రి లాగా బజారు బాష మాట్లాడారా? లాగుల తొండలు జొర్రకొడతాం, చెట్టుకు కట్టేసి కొడతాం అన్నారా? రుణమాఫీ అయ్యిందా? లేదా అని తెలుసుకోవటానికి వెళ్లారు. వారిపైన కూడా కాంగ్రెస్ చిల్లరగాళ్లు దాడి చేశారు. కాంగ్రెస్ గుండాలు వారిని వెల్దండ పోలీస్ స్టేషన్ వరకు వెంబడించారు. ఆ ఆడబిడ్డలు ఏం తప్పు చేశారు? వారికి సీఎం క్షమాపణం చెప్పాలి. నీ బండారం బయట పెట్టినందుకా? వారి మీద దాడి చేయించవ్. అంతే కాకుండా వాళ్ల మీద నికృష్టమైన భాషలో సోషల్ మీడియాలో కాంగ్రెస్ చిల్లర మనుషులు ప్రచారాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

**సమాధానం చెప్పలేని దద్దమ్మ ఈ సీఎం రేవంత్ రెడ్డి**

రుణమాఫీ విషయంలో వాస్తవాలను ప్రజల్లోకి పోయి సమాధానం చెప్పలేని దద్దమ్మ ఈ సీఎం రేవంత్ రెడ్డి. రుణమాఫీపై ఏ ఊరికైనా వెళ్దాం రా అని మేము సవాల్ చేస్తే రాలేదు. కానీ ఢిల్లీకి 20 సార్లు పోయిండు. క్షేత్రంలో తిరగాల్సిన సీఎం%ౌ%ఢిల్లీ చుట్టు చక్కర్లు కొడుతున్నారు. సీఎంకు దమ్ముంటే నువ్వు ఏ ఊరికి పోదామో చెప్పు. అక్కడికి వెళ్లి రుణమాఫీ అయ్యిందా అనే విషయాన్ని అడుగుదాం. ఎక్కడ కూడా చారాణ రుణమాఫీ కాలేదు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కొంత మంది పోలీసులు మాత్రం అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు**

రాష్ట్రంలో మనం పోలీసులను, వ్యవసాయ అధికారులను తప్పు బట్టాల్సిన పని లేదు. తప్పు ముఖ్యమంత్రిది, చేతకాని సన్నాసి సీఎంది. అయితే పోలీసుల మీద మాకు సానుభూతి ఉంది. కానీ కొంత మంది పోలీసులు మాత్రం అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు అది మంచిది కాదు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కూడా బెదిరింపులకు పాల్పడుతున్నారు. అత్యుత్సాహం ప్రదర్శించవద్దు. అధికారం మారుతుంది. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులకు సూచిస్తున్నా. తిరుమలగిరి ఘటనలో దాడి చేసిన వారిపై కేసులు పెట్టి అరెస్ట్ చేయాలి. మహిళా జర్నలిస్ట్‌లపై దాడులు చేసిన వారిపై కూడా కేసులు పెట్టి అరెస్ట్ చేయాలి. జర్నలిస్ట్‌లకే రక్షణ లేకపోతే%ౌ%రాష్ట్రంలో సామాన్య పౌరుల పరిస్థితి ఏందీ? అని కేటీఆర్ నిలదీశారు.

**హైదరాబాద్‌లో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయి..**

మంచిర్యాలలో ఎమ్మెల్యే కారణంగా మా నాయకుడు గొంతు కోసుకున్నాడు. మొత్తంగా వ్యవస్థలను అడ్డం పెట్టుకొని ఈ ముఖ్యమంత్రి అధికారం చెలాయించాలనుకుంటే అంతకన్నా మూర?త్వం మరొకటి ఉండదు. హైదరాబాద్‌లో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయి. నెల రోజుల్లో 28 హత్యలు అనే వార్తలు వస్తున్నాయి. ఈ నగరానికి ఏమైంది అంటూ సీఎంకు దన్నుగా నిలిచిన పత్రికలే వార్తలు రాస్తున్నాయి. పోలీసు యంత్రాంగం మీద మాకు సానుభూతి ఉంది. మిమ్మల్ని అడ్డం పెట్టుకొని సీఎం అధికారం చెలాయిస్తున్నాడు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కూడా మా పార్టీ యువకులను వేధిస్తున్నారు. ఇంకా ఇలాగే కొనసాగితే మా నుంచి ప్రతిఘటన కూడా తప్పదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తినవద్దనే మేము ఇప్పటి వరకు ఊరుకుంటున్నాం. మా సహనాన్ని, చేతగాని తనం అనుకోవద్దు. మేము ప్రతిఘటిస్తే అప్పుడు మమ్మల్ని నిందించవద్దు. కొంతమంది పోలీసులు మంత్రుల బర్త్ డే కార్యక్రమాల్లో పరవశించి పోతున్నారు. డీజీపీకి ఇలాంటి పోలీసుల మీద చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాం. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్న అన్ని నిర్మాణాలను కూల్చండి. పొంగులేటి, వివేక్, కేవీపీ, మధుయాష్కీ లాంటి నేతల భవనాలను కూల్చేసి ఆ తర్వాత సామాన్యుల భవనాలను కూల్చేయండి అని కేటీఆర్ సూచించారు.

# టీపీసీసీ చీఫ్ ఖరారు?

-మొదటిపేజీ తరువాయి

ఖరారయ్యింది. ఇక అధికారిక ప్రకటన మాత్రమే మిగిలి ఉందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. అన్నీ అనుకున్నట్లు జరిగితే శుక్రవారం రాత్రి లేదా.. శనివారం సాయంత్రంలోపు ప్రకటన ఉంటుందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఢిల్లీ పర్యటనలో బిజిబిజీగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఏఐసీసీ అగ్రనేతలతో సమావేశమయ్యారు. సుమారు గంటకుపైగా జరిగిన ఈ సమావేశంలో పీసీసీపై ఫుల్ క్లారిటీ వచ్చేసిందని తెలియవచ్చింది. ఈ సమావేశంలో మహేష్ పేరు ఖరారు కాగా.. ఢిల్లీ నుంచే అధికారిక ప్రకటన రానున్నట్లు సమాచారం. మరోవైపు ఇదే మీటింగ్‌లో మంత్రివర్గ విస్తరణపై కూడా ప్రధానంగా చర్చ జరిగినట్లుగా తెలిసింది.



**ఎవరీ మహేష్..?**

బొమ్మ మహేష్ కుమార్.. గౌడ సామాజిక వర్గానికి చెందిన నేత. 1966 ఫిబ్రవరి 24న నిజామాబాద్ జిల్లా, భీంగల్ మండలం, రహత్‌నగర్‌లో జన్మించారు. గిరిరాజ్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన ఆయన.. విద్యార్థి దశలో ఎన్ఎస్‌యూఐ (%చీూఖ×%) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1986లో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేశారు. 1994లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో డిచ్‌పల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా చిన్న వయస్సులోనే పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత 2013 నుంచి 2014 వరకు గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా పని చేశారు. ఆ తర్వాత 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం పీసీసీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2018లో నిజామాబాద్ అర్బన్ టికెట్ ఆశించిన ఆ ఎన్నికల్లో ఆ స్థానాన్ని అధిష్ఠానం మైనార్టీలకు కేటాయించడంతో పోటీ నుంచి తప్పుకున్నారు. అయితే.. రాష్ట్ర ఎన్నికల కమిటీలో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ కన్వీనర్ పదవిని హైకమాండ్ కట్టబెట్టింది. 2021 జూన్- 26న పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, 2022 డిసెంబర్- 10న కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కార్యనిర్వాహక కమిటీలోప్రత్యేక ఆహ్వానితుడిగా, 2023 జూన్- 20న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎన్నికల కమిటీలో సభ్యుడిగా నియమితులయ్యారు.
2023లో నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేయాలనీ భావించిన మహేష్.. ఆ నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి షబ్బీర్ అలీని పార్టీ అభ్యర్థిగా బరిలోకి దింపడంతో పోటీ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడంతో.. ప్రభుత్వం ఏర్పాటయ్యాక 2024 జనవరి 29న తెలంగాణ శాసనమండలిలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అయ్యారు. చూశారుగా.. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి వచ్చి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డారు. ఇన్ని రోజులకు ఆయన కష్టానికి తగిన ఫలితం లభించబోతోందని కార్యకర్తలు, అభిమానులు, అనుచరులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**రేసులో ఎవరెవరు..?**

సీఎం దక్షిణ తెలంగాణకి చెందిన వ్యక్తి కావడంతో.. ఉత్తర తెలంగాణ నేతకి పీసీసీ చీఫ్ ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. సీఎం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలకే పీసీసీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల నుంచి ఒక్కో పేరుతో షార్ట్ లిస్ట్ సిద్ధం చేసినట్టు సమాచారం. ఎస్సీ సామాజికవర్గం నుంచి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్.. ఎస్టీ సామాజిక వర్గం నుంచి బలరాం నాయక్.. బీసీ సామాజిక వర్గం నుంచి మధు యాష్కీ, మహేష్ కుమార్ గౌడ్.. పీసీసీ చీఫ్ రేసులోకి వచ్చారు. ఫైనల్‌గా మహేష్‌ను అదృష్టం వరించిందని.. ఒకట్రెండు రోజుల్లో అధికారిక ప్రకటన రానున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

## రుణమాఫీ సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు

-మొదటిపేజీ తరువాయి



వారి ఫిర్యాదులు స్వీకరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వివరాలు తప్పుగా నమోదైన 1,44,545 ఖాతాలకు సంబంధించి ఇప్పటికే 41,322అకౌంట్లు సరి చేసినట్లు మంత్రి వెల్లడించారు. వివిధ బ్యాంకుల్లో ఉన్న ఖాతాదారుల అకౌంట్లలో ప్రభుత్వం జమ చేసే మొత్తాలను అన్నదాతలకు అందేటట్లు చర్యలు తీసుకోవాల్సిందిగా తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. రెన్యువల్ అయిన ఖాతాలకు సొమ్మును తిరిగి చెల్లించేలా, మాఫీ అయిన అకౌంట్లకు సంబంధించి తిరిగి కొత్త రుణాలు మంజూరు చేసే విధంగా బ్యాంకు అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల సూచించారు.

## అది ముమ్మాటికి మమతా బెనర్జీ వైఫల్యమే : కె.నారాయణ



**హైదరాబాద్ :** మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. హనుమకొండలో జరుగుతున్న సీపీఐ తెలంగాణ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలకు హాజరై ఆయన మాట్లాడారు. దేశంలో మహిళల పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆరోపించారు. అలాగే పశిమ బెంగాల్‌లో వైద్యురాలిపై జరిగిన లైంగిక దాడి ఘటనను సీఎం మమతా బెనర్జీ వైఫల్యంగా చూస్తామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమిస్తామని చెప్పారు. కాగా, ఆ పార్టీ కౌన్సిల్ సమావేశాలు ఈనెల 22 నుంచి 24 వరకు మూడు రోజుల పాటు జరుగనున్నాయి.

## నిధులు ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి



అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈత కొలనులు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాలు, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్స్, ఫుట్‌బాల్ గ్రౌండ్స్, స్కేటింగ్ ట్రాక్స్, వాటర్ స్పోర్ట్స్, ఇతర క్రీడలకు సంబంధించీ వసతులు ఉన్నాయని సీఎం వివరించారు. 2002లో నేషనల్ గేమ్స్, 2003లో ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, 2007లో ప్రపంచ మిలటరీ గేమ్స్ హైదరాబాద్ వేదికగా జరిగిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు.

**నిధులు ఇవ్వండి..**

తెలంగాణలో యువత క్రీడా నైపుణ్యాల్ల వెలికితీసేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్పోర్ట్స్ యూనివర్సిటీల్లో క్రీడలకు సంబంధించిన అన్నీ రకాల శిక్షణ, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆయనకు చెప్పారు. విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అవసరమైన ఆర్థికసాయం అందజేయాలని మాండవీయను కోరారు. క్రీడా వసతుల అభివృద్ధి కోసం ఖేలో ఇండియా పథకం కింద విడుదల చేసే నిధుల మొత్తాన్ని తెలంగాణకు పెంచాలని విన్నవించారు. జీఎంసీ బాలయోగి స్టేడియం, షూటింగ్ రేంజ్, ఎల్బీ స్టేడియం, హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం అభివృద్ధికి సమర్పించిన డీపీఆర్‌లను ఆమోదించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## నల్లగొండ జిల్లాలో దారుణం..
## వైద్యుల నిర్లక్ష్యంతో కుర్చీలోనే ప్రసవించిన మహిళ



**నల్లగొండ :** నల్లగొండ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. వైద్యుల నిర్లక్ష్యంతో కుర్చీలోనే ఓ మహిళ ప్రసవించిన అమానవీయ ఘటన నల్లగొండ జిల్లా ప్రభుత్వ దదవాఖానలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..జిల్లాలోని నేరడుగొమ్మ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి అశ్విని గర్భిణి గురువారం రాత్రి పురిటినొప్పులతో జిల్లాలోని దేవరకొండ ప్రభుత్వ దవాఖానకు వెళ్లారు. అక్కడ డాక్టర్లు లేరని.. నల్గొండ ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని అక్కడి సిబ్బంది పంపించారు. దేవరకొండ నుంచి అంబులెన్స్‌లో నల్గొండ జిల్లా దవాఖానకు చేరుకున్నారు. ఇక్కడికి ఎందుకు వచ్చారని హాస్పిటల్ సిబ్బంది వారిని ప్రశ్నించారు. మూడో కాన్పు దేవరకొండలో చేయించక ఇక్కడి దాక రావడం ఏంటంటూ అసహనం వ్యక్తం చేస్తూ నిర్లక్ష్యం ప్రదర్శించారు. ఈ క్రమంలో అశ్వినిని బయట కుర్చీలోనే కూర్చోబెట్టారు నర్సులు. నొప్పులు వస్తున్నాయి అని చెప్పినప్పటికి ఎవరు పట్టించుకోలేదు. తీవ్ర నొప్పులతో బాధ పడుతూ అశ్విని కుర్చీలోనే డెలివరీ అయింది. కుర్చీ కింద తీవ్ర రక్త స్రావం కావడంతో అప్పుడు హాస్పిటల్ సిబ్బంది వచ్చి హడావుడి చేస్తూ పేషెంట్ పైనే ఆగ్రహం వ్యక్తం చేస్తూ తరువాత లోపలికి తీసుకెళ్లారు. ప్రస్తుతం తల్లిబిడ్డ క్షేమంగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ దారుణంపై అక్కడే ఉన్న ఇతర రోగుల బంధువులు, ఇతరులు వైద్యులు, సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితి మరెవ్వరికి రాకూడదని, నిర్లక్ష్యం చేసిన వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలి భర్త ఆంజనేయులు డిమాండ్ చేశారు. డ్యూటీలో ఉన్న డాక్టర్, నర్సులపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణ చందర్ హుటాహుటిగా హాస్పిటల్‌కు తరలి వచ్చారు. ఘటనపై వివరాలు సేకరించారు. బాధ్యులపై చర్యల కోసం నివేదికను ఉన్నతధికారులకు అందజేస్థానని తెలిపారు.

## మంకీపాక్స్‌పై తెలంగాణ సర్కార్ అప్రమత్తం..

**హైదరాబాద్:** విదేశాల్లో డేంజర్ బెల్స్ మోగిస్తున్న మంకీపాక్స్ వ్యాధిపై తెలంగాణ సర్కార్ అప్రమత్తమైంది. రాష్ట్రంలోకి వ్యాధి ప్రవేశించకుండా పలు చర్యలు తీసుకుంది. ఎయిర్ పోర్ట్‌ల్లో ప్రయాణికులను చెక్ చేసి.. ఆరోగ్య సమస్యలుంటే వారిని ప్రత్యేకంగా ఉంచుతోంది. మంకీపాక్స్ వ్యాప్తిపై వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఇప్పటికే అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనుమానితులను ఎప్పటికప్పుడు కనిపెడుతూ ఉండటానికి గాంధీ, నల్లకుంట ఫీవర్ ఆస్పత్రులను సిద్ధం చేశారు. ఎంపాక్స్ అనుమానితులను, వ్యాధి నిర్ధారణ అయిన వారికి చికిత్స అందించేందుకు అక్కడే ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేశారు. గాంధీ ఆసుపత్రిలో ఎంపాక్స్ చికిత్స కోసం ప్రస్తుతం 20 పడకలు కేటాయించారు. ఇందులో పురుషులకు, మహిళలకు పదేసి పడకలు కేటాయించినట్లు వైద్యులు తెలిపారు. ఫీవర్ ఆస్పత్రిలో ఆరు పడకలు ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు రాష్ట్రంలో కేసులు నమోదు కాలేదని, కానీ అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎంపాక్స్ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుల వద్దకు వెళ్లాలని చెప్పారు. మంకీ పాక్స్ ప్రస్తుతం పాకిస్థాన్ సహా ఆఫ్రికాలోని పలు దేశాల్లో విజృంభిస్తోంది. కాంగో, నైజీరియా, కామెరూన్ దేశాల్లో కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. ఆయా దేశాల నుంచి తెలంగాణకు వచ్చే వారిపై అధికారులు ప్రత్యేక నిఘా ఉంచారు. అనుమానితులు ఐసోలేషన్‌లో ఉండటం, లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రిలో చేరాలని వైద్యులు సూచిస్తున్నారు. మంకీపాక్స్ కోసం ప్రత్యేకంగా ఐసోలేషన్ వార్డును సిద్ధం చేసినట్లు గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజ్ కుమారి తెలిపారు. మంకీ పాక్స్ బాధితుల చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రిలో అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

**మంకీపాక్స్ లక్షణాలు..**

జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, శరీరంలోని వివిధ అవయవాలపై దద్దుర్లు, దురద, వెన్నునొప్పి, చలి, తీవ్ర అలసట. ఈ లక్షణాలు ఉన్న వారు వెంటనే వైద్యులను సంప్రదించడం ముఖ్యం.

## మహిళా జర్నలిస్టులపై దాడి..
## ఎట్టకేలకు స్పందించిన మహిళా కమిషన్



కొండారెడ్డిపల్లెలో మహిళా జర్నలిస్టులపై జరిగిన దాడిపై ఎట్టకేలకు మహిళా కమిషన్ స్పందించింది. ఈ సంఘటనపై వీలైనంత త్వరగా దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూలు ఎస్పీకి మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద లేఖ రాశారు. నిందితులపై తీసుకున్న చర్యలను పేర్కొంటూ నివేదిక ఇవ్వాలని సూచించారు. కాగా, మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారదను కాంగ్రెస్ గూండాల చేతిలో దాడికి గురైన మహిళా జర్నలిస్టులు సరిత, విజయారెడ్డి శుక్రవారం నాడు కలిశారు. తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.

**సీఎం స్వగ్రామంలో మహిళా జర్నలిస్టులపై దాడి..**

రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటున్న రుణమాఫీపై రైతుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొండారెడ్డిపల్లి వెళ్లిన మహిళా జర్నలిస్టులపై పట్టపగలే దాడి జరిగింది. కాంగ్రెస్‌కు చెందిన దాదాపు 150 మంది వారిని చుట్టుముట్టి అసభ్యంగా ప్రవర్తించారు. ఇక్కడ మీకేం పని అంటూ దౌర్జన్యానికి దిగారు. వారు రికార్డు చేసిన దృశ్యాలు బయటకు రాకుండా మెమొరీకార్డులు లాక్కున్నారు. పట్టపగలు సినిమాల్లోని వీధి గూండాలను తలపించారు. ఇంత జరిగాక, విషయం పోలీస్ స్టేషన్‌కు చేరాక కూడా వారిపై వేధింపులు ఆగలేదు. పోలీస్ స్టేషన్‌లోనే ఒకడు జర్నలిస్టుల్లో ఒకరిపై దాడికి యత్నించాడు. అయినా పోలీసులు చోద్యం చూశారు.

## సంపాదకీయం

# వేలెత్తి చూపితే సరిపోతుందా?

తెలంగాణ రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ వారు, బాధితుల కంప్లయింట్ ఆధారంగా అవినీతి అధికారులు నేరుగా డబ్బులు తీసుకుంటున్న సమయంలో పట్టుకొని రిమాండ్‌కు పంపడం జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. వారు అవినీతికి పాల్పడిన అధికారులు ఏ శాఖలో ఉన్నా వదలడం లేదు. అయినా అవినీతి, అధికారులలో పరువు పోతదనే భయం లేదు, లంచం తీసుకోవడం తమ హక్కులా భావించి యధేచ్ఛగా తమ కార్యకలాపాలు కొనసాగిన్నారు. లంచం తీసుకునే అధికారులని ప్రతి ఏటా అవినీతి శాఖ వారు పసిగట్టి పట్టుకుంటున్నప్పటికీ, అవినీతికి పాల్పడితే తప్పేంటి అన్న ధోరణి వారిలో కనబడుతోంది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన హైడ్రా (హైదరాబాదు డిజాస్టర్ రెస్పాన్స్ అసెట్ ప్రొటెక్షన్) అక్రమ నిర్మాణాలను చెరువు ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్‌లో పెద్ద పెద్ద నిర్మాణాలను సైతం కూల్చివేస్తున్నారు. అయితే హైడ్రా కూల్చివేతలు కొనసాగిస్తున్న నేపథ్యంలో అసలు చెరువు స్థలంలో ఆ నిర్మాణాలకి వివిధ శాఖల అధికారులు ఎలా అనుమతి ఇచ్చారనేది ప్రజల్లో ప్రశ్నార్థకంగా మారింది. ఇదంతా పక్కకు పెట్టి కొందరు ప్రజలు, నాయకులు, అధికారులు ప్రభుత్వాలను బదనాం చేస్తున్నారు. హైదరాబాదులోని చాలా చెరువులు ఆక్రమణలకు గురై కాలనీలుగా వెలసిన సంగతి మనకు తెలిసిందే. గొలుసు కట్టు చెరువులు ఒక చెరువు నిండిన తరువాత మరొక చెరువు నిండుకుంటూ లోతట్టు ప్రాంతాలలోకి వెళ్లీ ముఖ్యంగా మూసీనదిలోనే కలుస్తాయి. ఆ చెరువులు ఆక్రమ ణలకు గురై ఇళ్ల నిర్మాణాలు జరిగిన తరువాత నగరంలో కొద్దిపాటి వర్షం పడినా లోతట్టు ప్రాంతాలలో ఉన్న ఇళ్లలోకి వర్షపు నీరు వెళు తుంది. కొంతమంది ప్రజలు, నాయకులు, అధికారులు ఈ తప్పులు చేస్తూ ప్రభుత్వాలను బదనాం చేస్తున్నారు. గత ప్రభుత్వాలు హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయడానికి పూనుకున్నప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం హైదరాబాదు నగర శివారులలో 1980 తరువాత బాగా ఊపందుకుంది. ప్రస్తుతం ఇళ్ల స్థలాలు సామాన్యునికి అందకుండా ఉన్నాయి. చెరువుల ఆక్రమణకు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ హైదరాబాదులో పార్కులు, చెరువులు ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురౌతున్నాయి. కొత్తగా వచ్చిన ప్రభుత్వాలు అక్రమ నిర్మాణాలను తొలగి స్తున్నప్పటికీ ఈ తంతు మాత్రం ఆగడం లేదు. ప్రభుత్వ పనుల నిర్మాణాలు జరిగిన తరువాత ఎంక్వైరీల పేరుతో చాలా కాలయాపన జరుగుతూనే ఉంటుంది. అయినా ఎవరు అధికారంలో ఉన్నా టెండర్లు పిలిచే విధానంలో పారదర్శకత ఉండదు. పేమెంట్ విధానంలో ఒక జవాబుదారీతనం ఉండదు. ప్రభుత్వ పనులు చేయాలంటే రాజకీయనాయకుల, అధికారుల చేతులు తడపాల్సిందే. అప్పుడు పనులలో నాణ్యత లేదని ఎవరూ నిరూపించలేరు. ఆ నిర్మాణాలు కూలిపోయినప్పుడు మాత్రం గత ప్రభుత్వం కోట్ల అవినీతికి పాల్పడిందని పెద్దపెద్ద అక్షరాలతో వార్తా పత్రికలు, టి.వీలు మొరపెట్టుకుంటాయి. కానీ ఒక విషయం మనం గమనించాలి. ఒక రోడ్డు గుంతలు పడినా, ఒక బ్రిడ్జి కూలిపోయినా, నిర్మాణం చేసిన కాంట్రాక్టరు బాధ్యత వహించాలి. కానీ ఆ కాంట్రాక్టు ఇచ్చిన ప్రభుత్వాలను బదనాం చేస్తాయి ప్రతిపక్షాలు. అంటే అక్కడ అవినీతి జరుగుతుంది కాబట్టి ఆ బదనాంను వాళ్లు మోస్తున్నారు. ఒక నాయకుడు ముందుకు వచ్చి ఆ నిర్మాణాలకు ఆ కాంట్రాక్టరుదే బాధ్యత అని ఎక్కడా చెప్పలేదు. ప్రజాస్వామ్య పాలనలో మనం రాసుకున్న రాజ్యాంగం ప్రకారం, మూడు బలమైన స్థంభాలైన శాసనవ్యవస్థ, పాలనా వ్యవస్థ, న్యాయవ్యవస్థ. నాలగవదైన మీడియా అన్నీ కలసి ప్రజలకు మంచిపాలన అందించాలి. శాసన వ్యవస్థ ప్రథమ కర్తవ్యం, దేశానికీ, రాష్ట్రానికీ అవసరమైన చట్టాల శాసనాలను చెయ్యడం. పాలనా వ్యవస్థ ముఖ్య కర్తవ్యం, చట్టసభలు చేసిన శాసనాలను అమలుపరచడం. భారత రాజ్యాంగం ప్రకారం పాలనా వ్యవస్థ దేశాన్ని సంక్షేమరాజ్యంగా చెయ్యడంలో ముఖ్య పాత్ర వహించాలి. ప్రభుత్వాలు శాంతిభద్రతలను కాపాడుతూ, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే అభివృద్ధికి తోడ్పడాలి. ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత మనం నిర్మించుకున్న ప్రభుత్వాలదే. మరి ఎక్కడ లోపం జరుగుతోంది? రోజురోజుకూ ప్రజలకు ప్రభుత్వాలపై విశ్వాసం తగ్గుతోంది. నాయకులపై నమ్మకం సన్నగిల్లుతోంది. ఒక అధికారి ప్రభుత్వం నుండి జీతం పొందుతూ ప్రజలకు ఎంతవరకు న్యాయం చేస్తున్నానని నిజాయితీగా చెప్పగలుగుతాడు? 'నేరం నాది కాదు ఆకలిది' అని తెలుగు సినిమాలో ఎన్టీఆర్ ఒక పాటలో 'మంచిని సమాధి చేస్తారా.. ఇది మనుషులు చేసే పనియేనా.. మనలో పాపం చేయని వాడు... ఎవడో చెప్పండి.. ఏ దోషం లేని వాడు ఎవడో చూపండి..'అని నిలదీస్తారు. ఒక మహిళ తప్పు చేసిందని కొట్టడానికి కొందరు పిడికిలితో రాయి పట్టుకొని ఉన్నప్పుడు మీలో తప్పు చేయనివారు ముందుగా ఆ మహిళపై రాయి వేయండి అన్న సందర్భంలో ఒక్కరు కూడా అక్కడ ఉండరు. అంటే ప్రస్తుతం అందరం ఏదో ఒక పాపం చేస్తున్నామని హీరో మేలుకొలుపుతాడు. మంచిని గ్రహించి ఎవరికి వారు తప్పులు చేయకుండా స్వీయనియంత్రణ కలిగిఉండటమే సజ్జనుని లక్షణం. మన రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది. ఎన్నో పరిశోధనలు, సమాలోచనలు, ప్రముఖులైన ప్రజా ప్రతినిధులతో కూడిన కమిటీ రెండేళ్ల 11 నెలల 18 రోజులు శ్రమించి 1949 నవంబరు 26న రాజ్యాంగ నిర్మాణసభలో ఆమోదించుకొని సభ్యుల వివేకంతో కూడిన ఆలోచనా ధోరణుల వలన రాజ్యాంగం రూపుదిద్దుకొంది. లిఖిత రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దానిని అమలుపర్చడంలో ఆయాకాలాల్లో అవసరాలకు అనుగుణంగా అందరి సభ్యుల ఆమోదయోగ్యంతో మార్చుకునేందుకు అవకాశం కల్పించారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో సత్యం మాత్రమే విజయం సాధిస్తుందని విస్తృత ప్రచారంతో ముందుకెళ్లినప్పుడే ప్రభుత్వాలపై ప్రజలకు విశ్వాసం కలుగుతుంది. మన దేశ జాతీయ నినాదంగా స్వీకరించబడిన సత్యమేవ జయతే ప్రేరణతోనే మనం కోరుకుంటున్న సుపరిపాలన సాధ్యపడుతుంది.

# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత



ప్రతి సంవత్సరం ఆగస్టు 23 నుండి సెప్టెంబర్ 1 వరకు ప్రపంచ నీటి వారోత్సవాలను పాటిస్తారు. నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారము. ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపరూపమైన పదార్థము. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరూ అంతే అవసరం. నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహా సముద్రాలు ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టి గడ్డలా ఉంటుంది భూమి. భూమిమీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. నీరు మూడు రూపాల లో... ఘన రూపం అంటే మంచు గడ్డల రూపంలోను, ద్రవ రూపం, సముద్రాలు, నదులు, తటకములు మొదలగునవి, వాయు రూపంలో భూమండలం పై 71 శాతానికి పైగా ఆవరించి ఉంది. క్రొత్త క్రొత్త సమ్మేళన పదార్థముల తోను, విష పూరిత రసాయన పదార్థాల తోను నీరు కలుషిత మౌతున్నది. అలా కలుషితమైన జలము జల చక్రము ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థములను, అనగా రసాయన పదార్థములను కూడా కలుపుకొని వాయు రూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించ గానే ద్రవించి తిరిగి వర్ష రూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినపుడు రంగులలో వర్షము కురవడము, ఆమ్ల వర్షాలు కురవడము సర్వ సాధారణము. దాంతో ప్రకృతికి అపార నష్టము జగురుతున్నది. జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి, ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త దావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవ రసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది. నీటి ఎద్దడిని ప్రపంచంలో 80 దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్లు నడిచి పోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలు ఉన్నారు. మంచి నీల్లు దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగు మురికి నీటినే తాగాల్సిన దుస్థితిలో ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలా చోట్ల నీటి కొరత మూలంగా, కనీసం తాగు నీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహు దూరం కిలో మీటర్ల వరకు నడిచి వెళ్లి త్రాగు నీటిని తెచ్చుకునే అనివార్య పరిస్థితులను చూస్తూనే ఉన్నాం. మంచినీటి కంటే సముద్రపు నీరు చాలా ఎక్కువ పరిమాణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటి వనరులలో 99% ఉన్నది ఉప్పునీరే. ఇది 97% సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది త్రాగడానికి పనికొచ్చే నీరు 1% మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86%, నదుల్లో 0.02% ఉండగా మిగిలినవి భూగర్భ జలాలు. ప్రపంచ వ్యాప్తంగా త్రాగడానికి ఉపయోగపడే నీరు 0.3% మాత్రమే. నీటితో జీవం అంకురించింది. ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. జీవవైవిధ్య పరిరక్షణ. జీవం జలంతోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా..నీటిని వృధా చేస్తున్నాం..నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడి పోతుంటే..మనకు అందుబాటులో ఉన్న నీటిని వృధా చేస్తున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే..2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని, ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారనీ (కెమికల్ బాత్), వాటితోనే స్నానాలు చేస్తారనీ..దేశ సరిహద్దుల్లో కాపలా కాయాల్సిన సైనికులు నీటి వనరుల చుట్టు కాపలా కాసా పరిస్థితి ఉంటుందని.. తలంటు కోవడానికి నీరు సరిపోక ప్రజలందరూ బోడి గుండుతో జీవిస్తారనీ, స్త్రీ పురుషులందరూ రోజు తల షేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితిని ఎలా ఉంటుందో అంచనా వేయొచ్చు. భారత్‌లో సింధు నాగరికత, ఈజిప్టులో నైలు నది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. భారత చరిత్రంతా జలవనరుల తోనే ముడిపడి ఉంది. నీటిని పరిరక్షించు కోవాలనే నినాదాన్ని ప్రాచీన నాగరికతలు వెల్లడించాయి. భారతీయులకు నీటి విలువ తెలుసు కనుకే నదులను పూజించే ఆచారం ఉంది. నీటిని పూజించి, నదులకు, చెరువులకు, జలాశయాలకు హారతులిస్తారు. నారం అంటే నీరు. నీటిలో ఉంటాడు కాబట్టి శ్రీమహావిష్ణువుకు నారాయణుడు అని పేరు. నీటినే రూపంగా స్వీకరించి విష్ణువు నీటి విలువను చెప్తున్నాడు. శివుడు ఏకంగా గంగను తన తలపై ధరించి గంగాధరుడయ్యాడు. నీటిని వృధా చేయడం సృష్టికి, భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకమని పురాణాలు, ప్రాచీన గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా.. ఉన్న నీటిని సద్వినియోగం చేసు కోవడం, వృథాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వి నియోగం..తదితరాలన్నింటికీ ప్రాధాన్య మివ్వాలి.

# తొలి తెలుగు క్రైస్తవ కవి పురుషోత్తమ చౌదరి

ఆంధ్రక్రైస్తవ సంకీర్తనా పితా మహులు, తెలుగు క్రైస్తవ సంఘ పితామహుడు అని పిలువబడే కవిశేఖరుడు చౌదరి పురుషోత్తం పేరు వినని, ఆయన పాట గానం చేయని తెలుగు క్రైస్తవులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. ప్రముఖ వాగ్గేకారుల, ముఖ్యంగా త్యాగ రాయ కృతులతో గేయకవిత శిఖరాయమాన ప్రాభవాన్ని సంతరించుకొన్న 19వ శతాబ్దిలో, హిందూ దేవుళ్ళనే కీర్తించేందుకు కృతులుగాని, కీర్తనలు గాని కోకొల్లలుగా జన బాహుళ్యానికి అందుబాటులోకి వచ్చిన తరుణంలో 19వ శతాబ్ది పూర్వార్థం లోనే మొట్ట మొదటి సారిగా అన్య మతానికి చెందిన దేవుని కీర్తించేందుకు కీర్తనలను రచించిన కవి పురుషోత్తమ చౌదరి. 19వ శతాబ్దిలో క్రైస్తవ మతాన్ని స్వీకరించి, మనసా, వాచా, కర్మణా, క్రైస్తవ మత ప్రచారార్థం రచనలు చేసిన తొలి తెలుగు క్రైస్తవ కవి పురుషో త్తమ చౌదరి. అనేక క్రైస్తవ పద్య కృతులను, కీర్తనలను రచించి ఆంధ్ర క్రైస్తవ సార్వభౌముడు'గా ఖ్యాతి నొందారు. పురుషోత్తం చౌదరి (సెప్టెంబరు 5, 1803 – ఆగష్టు 23, 1890) తెలుగు క్రైస్తవ పదకవితా పితామహుడు. తొలి తెలుగు క్రైస్తవ వాగ్గేయకారులు. సి.పి. బ్రౌన్, త్యాగరాజుకు సమకాలికులు. తాను రాసిన కీర్తనలను స్వయంగా గానం చేస్తూ ప్రజా బాహుళ్యానికి అందించారు. శ్రీకాకుళం జిల్లా తెంబూరు (పాతపట్నం) శివారు మదనా పురం (తెంబూరు (పాతపట్నం) లో 1803, సెప్టెంబరు 5 న బెంగాలీ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన సుభద్రాదేవి, కూర్మా నాథ చౌదరి దంపతులకు జన్మించారు. తల్లి వీరి పూర్వీకులు పశ్చిమ బెంగాలు నుండి ఒరిస్సా ప్రాంతానికి వచ్చి స్థిరప డిన బెంగాల్ బ్రాహ్మణులు. తమ మతాచారాల ప్రకారం పురుషోత్తమ చౌదరికి ఏడు సంవత్సరాలప్పుడే ఉపనయన సంస్కారం జరిపి, గాయత్రీ మంత్రాన్ని ఉపదేశించారు. పురుషోత్తం చౌదరి బాల్యం నుండే మతనిష్ట కలిగి ఉండేవారు. నిరంతర విగ్రహారాధన, తీర్థ యాత్రలతో పాటు భుజాలపై వైష్ణవ మత సూచకాలైన శంఖు చక్రాల్ని కూడ కాల్పించు కొన్నారు. 1823 లో తన మేనమామ కుమార్తె యైన రాధామణి దేవిని వివాహం చేసికొన్నారు. సంస్కృతం, ఒరియా, తెలుగు భాషల్లో ప్రావీణ్యతను సంపాదించి, 20 సంవత్సరాలకే కవిత్వం రాయడం ఆరంభిం చారు. క్రైస్తవ్యాన్ని స్వీకరించక మునుపు చాలా హిందూ మత సంబంధిత భక్తి రచనల్ని చేశారు. ఆయన తన అన్న గారి పాఠశాలలో పనిచేస్తుండే వారు. అప్పుడే క్రైస్తవ్యం పట్ల ఆసక్తి కలిగి, దాని గురించి తెలుసు కోవాలనే తపనతో అన్వేషిం చడం మొదలు పెట్టారు. అదే సమయంలో ఆధునిక ప్రేషిత పితామహుడుగా పేరుగాంచిన విలియమ్



కేరీ తెలుగులో వ్రాసిన కరపత్రం ( %ఐతీఖ్షీ%) ఒకటి పురుషోత్తంకు చేతికి అందింది. అది చదివిన పురుషోత్తంకు క్రీస్తు గురించి మరి యెక్కువగా తెలుసు కోవాలని పించింది. దైవ సంకల్పం ప్రకారం మిషనరీ హెలెన్ నాట్, విలియమ్ డాసన్ మొదలైన క్రైస్తవ ప్రముఖులతో పరిచయం కలిగటం, అప్పటికే రెవ. ప్రిచెట్ (1818) తెలుగు లో అనువదించిన నూతన నిబంధన తన చేతికందటంతో ఆయన ఆశ నెరవేరింది. పురుషోత్తం చౌదరి దాన్ని బాగా చదివారు. 1829 లో విశాఖ పట్నంలో క్రైస్తవ సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. 1833 అక్టోబరు 6 వ తేదీన క్రీస్తుని అనుసరించాలని నిర్ణయించు కొన్నారు. 1833లో 'కులాచార పరీక్ష' అనే పత్రికను రాసి, కుల వ్యవ స్థను ఖండించారు. 1833 అక్టోబరులో కటక్‌లో 'బాప్తిస్మం' తీసుకొని, క్రైస్తవ మత ప్రచారం ప్రారంభించారు. 18 రోజులు కాలినడకన పాటలు పాడు కుంటూ ప్రచారం చేస్తూ మద్రాసు వెళ్లారు. 1833 అక్టోబరు 6 వ తేదీన అదే రోజు తన తోటి క్రైస్తవులతో కలిసి ఆరాధిస్తూ..."మా యేసుక్రీస్తుని – మరుగు గల్గెనురా, నా యాత్మ ఘన రక్ష – నగము నెక్కెను రా"...అనే కీర్తనను పాడారు. అది తెలుగులో వెలువడిన మొట్టమొదటి క్రైస్తవ గీతం. పురుషోత్తం క్రైస్తవుడవ్వడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల నుండి ఎంతో వ్యతిరేక తను, మరెన్నో అవరోధాలను ఎదుర్కోవలసి వచ్చింది. కాని ఈ శోధనలన్నీ తనలో నిరాశను కలిగించడానికి బదులుగా తాను పొందిన రక్షణాను భవాన్ని ఇతరులకు ప్రకటించా లనే తృష్ణను పెంచాయి. 1836 ఏప్రిల్ 3 వ తేదీన ఆయన భార్య రాధామణి దేవి కూడా క్రైస్తవ్యాన్ని స్వీకరించారు. ఆ సంవత్సరమే చౌదరిని మిషనరీగా అభిషేకించారు. అనేక శ్రమలకు, తిరస్కారాలకు గురైనప్పటికీ, విశ్వాసంలో వెనుకడుగు వేయక, వేలకొలది మైళ్ళు కాలినడకను ప్రయాణిం చి, ఆంధ్ర దేశంలో అధికభాగం పర్యటిస్తూ విస్తృత సేవ చేసి, తెలుగు క్రైస్తవ సంఘ పితా మహుడయ్యారు. చౌదరి విరచిత ఆణిముత్యాల లాంటి పాటలన్నీ కేవలం భక్తిపూరిత మైనవే కాకుండా, సాహితీ సంపదతో తుల తూగు తుంటాయి. కేవలం కీర్తనల్ని మాత్రమే గాక " క్రైస్తవ నీతి ప్రకాశం, సత్య వేద సార సంగ్రహం, "కులాచార పరీక్ష" ఇత్యాది ఎన్నో గ్రంథాల్ని కూడా రచించారు. ఆయన రచనల్లో ఎక్కువగా విగ్రహారా ధనని ఖండించారు. ఆయన వ్రాసిన ప్రతి పాట స్వీయ జీవితానుభవ లోతుల్లో నుండి పెల్లుబికినదే. అందుకే అవి ఈ నాటికీ తెలుగు క్రైస్తవ సాహిత్యంలో సజీవ సంకీర్తన లుగా నిలిచి పోయాయి. 1882 లో కనుచూపు పూర్తిగా మందగించిన సమయంలో తన కుమార్తెను పిలిపించుకొని, "సకలేంద్రియములారా – చాలు మీ పనిదీరె" అనే పాటను పాడి, ఆమెచే వ్రాయించారు. చివరకు 1890, ఆగస్టు 23 న తన 87 వ యేట ప్రభువుని చేరుకొన్నారు. చౌదరి కవి ఎన్నో కీర్తనలు రచించారు. పద్య కావ్యాల రచనలలో పద్య కృతులు ఐదు లభిస్తున్నాయి. వాటిలో రెండు శతకాలు – ఒకటి 'యేసు నాయక శతకము'బీ రెండవది 'యేసు క్రీస్తు ప్రభు శతకము'. ఇక, 'పంచ చామర పన్నములు' పంచ చామర ఛందస్సులో మకుట సహితంగా యెహెరీవాను దలతున్" అన్న కీర్తనను పొందు పరిచాడు కవి. సాగిన అర్థశతి. 'పంచ రత్నములు' ఐదు సీస పద్యాల సంకలనం. క్రైస్తవ నీతి ప్రకాశము, 'సత్యవేద సార సంగ్రహము' అనేవి పద్య కావ్యాలు, వీటిలో క్రీ.శ. 1845లో వెలువడిన 'యేసు నాయక శతకము' తెలుగు శతక వ్మాయంలో మొట్ట మొదటి క్రైస్తవ శతకం. ప్రస్తుతం చౌదరి రాసిన కీర్తన వినిపించని చర్చి, క్రైస్తవుల ఇళ్లు లేవు. 1933లో చౌదరి శతజయంతి ఉత్సవాలు ఆంధ్రా – ఒరిస్సాలో ఘనంగా నిర్వహించారు. పురుషోత్తమ చౌదరి స్వహస్తాలతో శ్రీకాకుళం చిన్న బజారులోని తెలుగు బాప్టిస్టు చర్చిని దాదాపు 150 ఏళ్ల క్రితం నిర్మించారు. ఆయన భార్య శ్రీకాకుళంలోనే మరణించారు.

# వర్షాకాలంలో స్కిన్‌ను ఎలా కాపాడుకోవాలి?



వాతావరణ మార్పుల వల్ల చర్మంపై అదనపు నూనె ఉత్పత్తి అవుతుంది. లేదంటే చెమట వస్తుంది. బ్యాక్టీరియా, శిలీంధ్రాలు వృద్ధి చెందడానికి అనువైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇక రంధ్రాలు మూసుకొని పోయి మొటిమలు కూడా వస్తాయి. అదనంగా, తేమతో కూడిన పరిస్థితులు చర్మాన్ని అంటువ్యాధులు, చికాకుకు గురి చేస్తాయి. వాతావరణం చల్లగా ఉండటం, ఈ చల్లటి వాతావరణంలో తేమ ఎక్కువ ఉండటం వల్ల స్కిన్ సమస్యలు ఎక్కువ వస్తుంటాయి. అందుకే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఈ వర్షాకాలపు సమస్యల నుంచి మీరు బయటపడవచ్చు. 1. టీ ట్రీ ఆయిల్: టీ ట్రీ ఆయిల్‌లో సహజ యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి మొటిమలను కలిగించే బ్యాక్టీరియా ను తగ్గించి, ఎర్రగా మారిన చర్మానికి ఉపశమనం అందిస్తాయి. దీన్ని రాయడం వల్ల రంధ్రాలలోకి వెళ్లి మలినాలను తొలగిస్తుంది. మొటిమలను తగ్గించడంలో సహాయం చేస్తుంది. 2. అలోవెరా జెల్: అలోవెరా జెల్ స్కిన్ కు మంచి ఉపశమనం అందిస్తుంది. ఇది సహజమైన మాయిశ్చరైజర్. చికాకుగా అనిపించే చర్మాన్ని కూల్ చేసి మంటను కూడా తగ్గిస్తుంది. అంతేకాదు దానిలో ఉండే యాంటీ బాక్టీరియల్ లక్షణాలు మొటిమలు కలిగించే బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. 3. వేప ముద్ద:వేప శక్తివంతమైన యాంటీ బాక్టీరియల్. యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది మొటిమలు కలిగించే బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా పోరాడుతుంది. వేప పేస్ట్‌ను చర్మానికి అప్లై చేయడం వల్ల రంధ్రాలను శుభ్రపరచవచ్చు. ఎరుపును తగ్గించవచ్చు. భవిష్యత్తులో పగుళ్లు ఏర్పడకుండా జాగ్రత్త తీసుకోవచ్చు. 4. తేనె, దాల్చిన చెక్క: తేనె యాంటీ బాక్టీరియల్ లక్షణాలతో సహజ హ్యూమెక్టెంట్ గా పని చేస్తుంది. దాల్చినచెక్కలో యాంటీమైక్రోబయల్ గుణాలు ఉన్నాయి. ఈ రెండు కలిసి మొటిమలను కలిగించే బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. మంటను తగ్గించి చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. ఇది నూనెను అధికంగా ఉత్పత్తి చేయకుండా నిరోధిస్తుంది. 5. గ్రీన్ టీ: గ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి వాపును తగ్గించడంలో సహాయపడతాయి. చర్మంపై బ్యాక్టీరియాతో పోరాడుతాయి. చల్లారిన గ్రీన్ టీని స్కిన్ మీద అప్లై చేయడం లేదా టోనర్‌గా ఉపయోగించడం వల్ల మీ స్కిన్ కు మంచి మెరుపు వస్తుంది. జిడ్డును తగ్గించి మీ స్కిన్ సమస్యలను కూడా తగ్గిస్తుంది. 6. నిమ్మరసం: నిమ్మరసంలో విటమిన్ సి, సిట్రిక్ యాసిడ్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి సహజమైన ఎక్స్‌ఫోలియెంట్‌లుగా పనిచేస్తాయి. రంధ్రాలను అన్‌క్లాగ్ చేయడంలో సహాయపడతాయి.

# ఆరోగ్యానికి వాకింగ్ మంచిదా?

ఆరోగ్యంగా ఉండాలంటే మంచి తిండి, సరైన నిద్ర, వ్యాయామం తప్పనిసరి. కొంతమంది అయితే ఈ వ్యాయామం కోసం ప్రతిరోజు సమయం కేటాయిస్తారు. రోజూ వ్యాయామం చేయడం వల్ల బాడీ ఫిట్‌గా ఉంటుందని నమ్ముతారు. అయితే వ్యాయామం చేసేటప్పుడు కొందరు వాకింగ్ చేస్తే మరికొందరు రన్నింగ్ చేస్తారు. అసలు రెండింటిలో ఏది మంచిది. రెండింటికి వేర్వేరుగా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఉదయాన్నే వ్యాయామం చేయడం వల్ల రోజంతా చాలా యాక్టివ్‌గా ఉంటారు. అలాగే మైండ్ చాలా రిఫ్రెష్‌గా కూడా ఉంటుంది. లైఫ్ గజి బిజీగా కాకుండా ఒక ప్లానింగ్ మీద చిరాకు లేకుండా రోజంతా ఉంటారు. కొంతమంది వాళ్ల వర్క్‌తో బిజీగా ఉంటారు. దీంతో చిన్న విషయాలకి కోపం, ఆందోళన చెందుతారు. అదే వ్యాయామం చేస్తే అలాంటి సమస్యలు ఉండవు. మీ మైండ్ బాగా పనిచేయడంతో పాటు మంచి సెన్సాఫ్ హ్యూమర్ కూడా ఉంటుంది. అయితే రోజూ వ్యాయామం చేసేవాళ్లు వాకింగ్ చేయడం మంచిదా? లేకపోతే రన్నింగ్ చేయడం మంచిదా? వాకింగ్‌తో ప్రయోజనాలు: వాకింగ్, రన్నింగ్ రెండు ఆరోగ్యానికి మంచివే. రెండింటి వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. కాకపోతే ఎవరి ఆరోగ్య పరిస్థితిని బట్టి వాళ్లు ఎంచుకోవాలి. అయితే రన్నింగ్ చేయడం వల్ల కేలరీలు తొందరగా బర్న్ అవుతాయి. నడకలో అయితే తక్కువగా అవుతాయి. బరువు తగ్గాలనుకునేవాళ్లకు వాకింగ్ కంటే రన్నింగ్ బెటర్. వ్యాయామం కొత్తగా ప్రారంభించినట్లయితే వాకింగ్ ఎంచుకోవడం మేలు. ఎందుకంటే రన్నింగ్ ఒక్కసారిగా చేయడం కష్టమవుతుంది. కాబట్టి కొన్ని రోజులు వాకింగ్ చేయాలి. ఆ తర్వాత రన్నింగ్ చేయడం మొదలుపెట్టాలి. కీళ్ల నొప్పులు, గుండె సమస్యలు, కండరాల నొప్పులు ఉన్నట్లయితే వాకింగ్ చేయడం మంచిది. వాకింగ్ చేయడం వల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుంది. అలాగే జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది. అలాగే బాడీగా ఫిట్‌గా ఉండటంతో పాటు కడుపునొప్ప, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను కూడా వాకింగ్‌తో తగ్గించుకోవచ్చు. రన్నింగ్‌తో ప్రయోజనాలు: గుండె సమస్యలు ఉన్నవాళ్లు రన్నింగ్ అంతగా చేయకపోవడం మంచిది. ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది. రోజూ రన్నింగ్ చేయడం వల్ల తొందరగా బరువు తగ్గవచ్చు. వాకింగ్ కంటే రన్నింగ్ కండరాలను బలపరుస్తుంది. అలాగే ఎముకల సాంద్రతను పెంచి.. ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రాత్రిపూట నిద్రపట్టని వాళ్లు రెగ్యులర్‌గా రన్నింగ్ చేస్తే మంచిగా నిద్ర పడుతుంది. ఎందుకంటే బాడీ బాగా అలిసి పోయి ఉంటుంది. దీంతో రాత్రి సమయం అంతగా మెలుకవలో ఉండరు. హ్యాపీగా నిద్రపోతారు. రన్నింగ్ చేయడం వల్ల శరీరంలో ఆక్సిజన్ మార్పిడి సామర్థ్యాన్ని మెరుగుపడేలా చేస్తుంది. అలాగే మెదడు జ్ఞాపకశక్తి పెరిగేలా చేయడంతో పాటు మైండ్ ఎప్పుడు ఒత్తిడికి గురికాకుండా ఫ్రెష్‌గా ఉంటుంది. వాకింగ్, రన్నింగ్ కూడా ఆరోగ్యానికి మంచివే. కానీ వాళ్ల ఆరోగ్య సమస్యలను బట్టి మీరు ఎంచుకోవాలి.



# అందానికి జపనీస్ సీక్రెట్..



కొంతమంది కొన్ని బ్యూటీ టిప్స్ పాటిస్తూ వారి స్కిన్ మెరుపును పెంచుకుంటారు. కొందరు నేచురల్ ప్రొడక్ట్స్ వాడితే మరికొందరు మాత్రం ఖరీదైన ప్రొడక్ట్స్ లను వాడుతుంటారు. కానీ అన్ని ప్రొడక్ట్స్ అందరికీ సూట్ అవవు. కొన్ని సార్లు వాటి వల్ల సమస్య మరింత పెరిగే అవకాశం కూడా ఉంటుంది. ఎంత ఖరీదు చేసే ప్రొడక్ట్స్ లను వాడినా సరే ఫలితం మాత్రం శూన్యంగా ఉంటుంది. దీంతో ఆయుర్వేదానికి షిఫ్ట్ అవుతారు మరికొందరు. అక్కడ కొన్ని సార్లు ఫలితాలు ఉంటే కొన్ని సార్లు ఉండవు. ఇక మందారం, తేనె, పసుపు, అలోవెరా వంటివి ఇంట్లోనే వాడుతూ స్కిన్ మెరుపును, చర్మ సమస్యల నుంచి దూరం అవుతుంటారు. ఇక మన ఇండియన్ సీక్రెట్స్ మీలో చాలా మందికి తెలిసిందే. కానీ ఇప్పుడు మనం ఒక బెస్ట్ ఫేషియల్ మసాజ్ గురించి తెలుసుకుందాం. మీరు బ్యూటీ పార్లర్ లో ఎన్నో డబ్బులు ఖర్చు పెట్టి ఉంటారు కదా. మసాజ్ లు, మేకప్, ఫేషియల్స్ తో తమ స్కిన్ ను కాపాడుకుంటారు. అయితే మీరు ఇలాంటివి అన్నీ చేస్తుంటే జస్ట్ ఇప్పుడు మనం చెప్పుకోబోయే చిన్న పని చేసి చూడండి. మీకు మంచి రిజల్ట్ ఉంటుంది అంటున్నారు నిపుణులు. గువాషా.. ఇదేంటి పేరు కొత్తగా వింతగా ఉంది అనుకుంటున్నారా? ఇది జపనీస్ బ్యూటీ సీక్రెట్. మన ఇంతకు ముందు అనుకున్నాం కదా మన దేశీయుల సీక్రెట్ కాకుండా ఇతర దేశస్థుల సీక్రెట్ గురించి తెలుసుకుందామని.. సో స్టోరీ చదివేసేయండి. ఈ ఫేషియల్ మసాజ్ వల్ల చాలా లాభాలున్నాయి. అందులో ముఖ్యంగా గువా షా మసాజ్‌తో కలిగే లాభాలు ఒకసారి తెలుసుకోని ఆచరించండి. ఈ స్టోన్‌తో మసాజ్ చేస్తే ముడతలు, మచ్చలు తగ్గి ముఖ కాంతి మెరుగు అవుతుంది. గువా షా.. ఇది జపనీస్ బ్యూటీ సీక్రెట్. అక్కడ ఆడవారి స్కిన్‌కేర్‌లో కచ్చితంగా ఈ గువా షా స్టోన్ ను ఉపయోగిస్తారు. ఈ మసాజ్ చర్మంలో రక్తప్రసరణని పెంచి చర్మ కాంతిని పెంపొందిస్తుంది. చర్మాన్ని టైట్‌గా మార్చి యవ్వనంగా కనిపించేలా చేస్తుంది ఈ గువాషా స్టోన్. దీనితో రెగ్యులర్‌గా మసాజ్ చేస్తే స్కిన్ యంగ్‌గా కనిపిస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా మసాజ్ చేస్తే ముడతలు, ఫైన్‌లైన్స్ తగ్గుముఖం పడుతాయి అంటున్నారు నిపుణులు. ఈ మసాజ్‌తో చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తి ఎక్కువగా అవుతుంది. దీంతో స్కిన్‌లో సాగే గుణం పెరిగి మరింత అందంగా కనిపిస్తారు. అంతేకాకుండా, దీంతో మసాజ్ చేస్తే ముఖంపై వాపులు ఉన్నా సరే అవి తొలిగిపోతాయి. ట్యాక్సిన్స్ కూడా నయం అవుతాయి. ఈ స్టోన్‌తో మసాజ్ చేయడం వల్ల కండరాల ఒత్తిడి తగ్గి గ్లో పెరిగి ముఖం షైనీగా అవుతుంది. మొటిమలు, మచ్చలు తగ్గి ముఖం బ్రైట్‌గా కనిపిస్తుంది. గువా షా స్టోన్‌తో మసాజ్ చేయడం వల్ల కంటి కింద నల్లని వలయాలు, వాపులు ఉన్నా సరే తగ్గుముఖం పడతాయట.. రెగ్యులర్‌గా మసాజ్ చేస్తే కళ్ళు చాలా అందంగా ఆకర్షణీయంగా మారుతాయట. మసాజ్ చేసేటప్పుడు కళ్ళ కింద ఏరియా దగ్గర చాలా సున్నితంగా ఉంటుంది కాబట్టి జాగ్రత్త వహించాలి. మీ స్కిన్‌కి సరిపోయే ఏదైనా సీరమ్ తీసుకుని ముఖానికి అప్లై చేసి ఆ తర్వాత ఈ రాయిని క్లీన్ చేసి అప్పుడు ముఖంపై మసాజ్ చేసుకోండి. కింద నుంచి పైకి స్ట్రోక్స్ ఇవ్వడం వల్ల మంచి రిజల్ట్ ఉంటుంది. దీని వల్ల చర్మ సమస్యలన్నీ దూరం అవుతాయి.

## వర్షాకాలంలో ఇమ్యూనిటీని పెంచే ఫుడ్స్



సాధారణంగా వైద్యులు వర్షాకాలంలో కొన్ని ఆహార పదార్థాలను దూరం పెట్టమని చెబుతుంటారు. వర్షాల వల్ల వాతావరణం చాలా చల్లగా ఉంటుంది. అదే సమయంలో అనారోగ్య సమస్యలు కూడా వస్తాయి.దీనికి ప్రధాన కారణం ఇన్‌ఫెక్షన్లు, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం. వానా కాలంలో ఇమ్యూనిటీని పెంచే కూరగాయలను తీసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ చూద్దాం.. ఆనపకాయను మనం నిత్యం తింటూనే ఉంటాము. దీనిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఇది శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. దీనిలో విటమిన్ సి, కాల్షియం, ఫైబర్ అధికంగా ఉంటుంది. కాబట్టి, ఈ కూరగాయని తినని వారు అలవాటు చేసుకోండి. దీనిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ పని తీరును మెరుగుపరుస్తుంది.కాకరకాయను మనలో చాలామంది దూరం పెడతారు. కానీ, ఇది మన ఆరోగ్యానికి మంచిది. ఎందుకంటే, దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటాయి. ఇమ్యూనిటీ పవర్ ని పెంచుతుంది.ఫలితంగా రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. టొమాటోని కూడా వర్షాకాలంలో ఎక్కువగా తీసుకోవాలి. ఇందులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. విటమిన్ సి మన శరీరంలో వైట్ బ్లడ్ సెల్స్ ని పెరిగేలా చేస్తాయి.

## సన్ బాత్ థెరపీ ప్రయోజనాలు

మారుతున్న కాలానుగుణంగా మనిషి జీవిత కాలం కూడా తగ్గుతుంది. తీసుకొనే అనారోగ్యకరమైన ఫుడ్‌ని బట్టి అతి చిన్న వయస్సులోనే అనేక వ్యాధుల బారిన పడి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. రోజంతా ఇంట్లోనే, ఏసీలో ఉంటూ సేద తీరుతున్నారు. కనీసం గంట కూడా సూర్యరశ్మిలో ఉండట్లేదు.

సూర్యకాంతి నుంచి విడుదల అయ్యే విటమిన్ డి శరీర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని విషయం తెలిసిందే. అయితే చాలామందికి సన్ బాత్ గురించి పెద్దగా తెలియదు. రోజూ కాకపోయినా అప్పుడప్పుడు సన్ బాత్ చేస్తుంటే ఎంతో ఆరోగ్యంగా ఉంటామని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ ఈ సన్ బాత్ అంటే ఏంటి? అసలు ఏ సమయంలో ఈ సన్ బాత్ చేయాలి? 1) సన్ బాత్ అంటే ఏమిటి, దాని ప్రయోగాలు:సూర్యకాంతిలో కొంత సమయం ఉండటాన్నే సన్ బాత్ అంటారు. రోజూ ఈ బాత్‌ను చేయడం వల్ల ఆరోగ్యానికి బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయి. సూర్యకాంతి నుంచి వెలువడే విటమిన్ డి మనకి తాకినప్పుడు బాడీ యాక్టివ్‌గా ఉంటుంది. ఈ సూర్యకాంతి నుంచి వచ్చే విటమిన్ డి కాల్షియంను గ్రహించడంలో సాయపడుతుంది. కాల్షియం ఎముకలను దృఢంగా ఉండేలా సాయపడుతుంది. అలాగే ఎముకల సాంద్రతను పెంచడంతో పాటు ఎముక పగుళ్ల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. బోలు ఎముకల వ్యాధి, రికెట్స్ వంటివి రాకుండా కాపాడుతుంది. అలాగే అధిక రక్తపోటును తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. 2) సన్ బాత్‌కి ఎంత సమయం వెచ్చించాలి: సాధారణంగా ఈ సన్ బాత్‌ను రోజుకి 15 నుంచి 30 నిమిషాలు చేస్తే సరిపోతుంది. ఇలా రోజూ చేయడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరానికి తగినంత విటమిన్ డి అందడం వల్ల ఎలాంటి సమస్యలు రావు. వచ్చిన తట్టుకునే సామర్థ్యం సన్ బాత్ కల్పిస్తుంది. అయితే ఈ సన్ బాత్‌ను ఒక లిమిట్‌లో మాత్రమే చేయాలి. అంతకంటే ఎక్కువగా చేస్తే అనారోగ్య సమస్యలు కూడా వస్తాయి. అయితే చాలా మందికి డైలీ చేసే సమయం లేనప్పుడు వారానికి ఒక్కసారి చేసిన మంచి ప్రయోజనం ఉంటుంది. 3) అధిక సమయం వెచ్చిస్తే కలిగే నష్టాలు: సన్ బాత్‌ను ఎక్కువ సేపు చేయకూడదు. ఎవరైనా గంట కంటే ఎక్కువగా సూర్యకాంతిలో ఉంటే శరీరంలో విటమిన్ డి ఉత్పత్తి చేసే సామర్థ్యం గరిష్ట స్థాయికి వెళ్తుంది. దీనివల్ల మీరు సూర్యరశ్మి తీసుకున్న ప్రయోజనం ఉండదు. గంట కంటే ఎక్కువ సమయం ఉంటే చర్మానికి హాని కలుగుతుంది. కొన్నిసార్లు చర్మ క్యాన్సర్ కూడా వచ్చే ప్రమాదముంది. అయితే సన్ బాత్‌ను వేసవిలో చేయకపోవడం మంచిది. ఈ సన్ బాత్‌ను చేస్తే చాలు ఆరోగ్యం బాగుంటుందని అనుకోవద్దు. దీనితో పాటు మంచి ఆహారం కూడా తీసుకోవాలి. అలాగే సన్ బాత్ వల్ల బద్ధకం పోతుంది. అలసట నుంచి ఉపశమనం లభిస్తుంది. నిద్ర కూడా మంచిగా పడుతుంది. ఆందోళన, ఒత్తిడి తగ్గి రోజంతా చాలా యాక్టివ్‌గా ఉంటారు. శారీరక ఆరోగ్యం కుదుటపడటంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా బాగా మెరుగుపడుతుంది. కాబట్టి రోజుకు కనీసం పది నిమిషాలైన సన్ బాత్ చేస్తే మంచి ఫలితాలుంటాయి.



# టీకా వికటించి సౌదీలో యాతన
# వాపస్ తెప్పించాలని వేడుకోలు

**విదేశాంగ అధికారి పిఓఈ కి ఫిర్యాదు చేసిన బాధితుడి తల్లి**

**హైదరాబాద్ గల్ఫ్ మెడికల్ సెంటర్ నిర్లక్ష్యంపై విచారణకు డిమాండ్**



**జగిత్యాల :** గల్ఫ్ కు వెళ్లే క్రమంలో హైదరాబాద్ లోని ఒక 'గల్ఫ్ మెడికల్ సెంటర్' లో వైద్య పరీక్షలతో పాటు, టీకా ఇంజక్షన్ వేయించుకుని 'ఫిట్' సర్టిఫికెట్ తో సౌదీకి వెళ్లిన ఒక యువకుడు టీకా వికటించి అనారోగ్యం పాలైన సంఘటన బాధితుడి తల్లి విదేశాంగ శాఖ కు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చింది.సౌదీలో ఉద్యోగం చేస్తున్న జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం సంగెమ్ గ్రామానికి చెందిన పోతుగంటి చంద్రశేఖర్ ఆరోగ్యం క్షీణిస్తున్నందున అత్యవసరంగా ఇండియాకు వాపస్ తెప్పించాలని అతని తల్లి లక్ష్మి గురువారం హైదరాబాద్ లోని విదేశాంగ శాఖ, పిఓఇ (ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రంట్స్) కార్యాలయంలో గల్ఫ్ జెఏసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ తోకలసి ఆమే వినతి పత్రం సమర్పించారు.చంద్రశేఖర్ జూన్ 24న హైదరాబాద్ లోని ఎస్కే మెడికల్ సెంటర్ (గల్ఫ్ దేశాలు గుర్తించిన వైద్య కేంద్రం) లో వైద్య పరీక్షలు చేయించుకున్నాడు. జులై 11 నాడు ఉద్యోగ వీసాపై సౌదీ అరేబియాలోని అల్-బాద్, తాబూక్ కు వెళ్లి ఫ్యామ్కో కంపెనీ నియోమ్ ప్రాజెక్ట్ లో క్లీనింగ్ సూపర్ వైజర్ గా చేరాడు. టీకా ఇంజెక్షన్ వలన ఇన్ఫెక్షన్ తో కుడి భుజం గాయమై రక్తం కారుతున్నా కంపెనీ యాజమాన్యం పట్టించుకోవడం లేదని మెరుగైన చికిత్స కోసం తనను ఇండియాకు పంపించాలని చంద్రశేఖర్ కోరుతున్నాడు. ఈమేరకు తన ఉద్యోగానికి రాజీనామా కూడా సమర్పించాడు. సెప్టిక్ అయి భుజం కొట్టేయాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చని అతను ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. ఢిల్లీ లోని హెచ్.ఆర్. ఇంటర్నేషనల్ అనే రిక్రూటింగ్ ఏజెన్సీ ద్వారా చంద్ర శేఖర్ సౌదీ వెళ్ళాడు. తన కుమారుడిని వాపస్ తెప్పించడంలో ఏజెన్సీ వారు సహకరించాలని తల్లి లక్ష్మి కోరారు. నిర్లక్ష్యంగా టీకా వేసి తన కుమారుడి అనారోగ్యానికి కారకులైన హైదరాబాద్ లోని ఎస్కే మెడికల్ సెంటర్ పై ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ తగిన విచారణ చేయాలని ఆమె కోరారు. టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి విజ్ఞప్తి మేరకు సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) వలంటీర్ రంజిత్ చిత్తలూరి బృందం చంద్రశేఖర్ కు సహకరిస్తున్నట్లు టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి తెలిపారు..

# వృద్ధులను పోషించకపోతే చట్టపర చర్యలు

**మెట్ పల్లి :** వయోవృద్ధులైన తల్లిదండ్రుల పోషణ,సంరక్షణ, భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం పై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ జిల్లా అసోసియేషన్ ముద్రించిన వయోధికుల సంక్షేమ,రక్షణ చట్టం 2007 నియమావళి 2011 చట్టం సంక్షిప్త సమాచార అవగాహన పత్రికలను ,సీనియర్ సిటీజేన్స్ పిలుపు పుస్తకాలను మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ తల్లిదండ్రులైన వయో వృద్ధులను పోషించక నిరాదరిస్తున్న,వేధిస్తున్న వారిపై తమకి ఫిర్యాదులు చేయవచ్చున్నారు.వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందన్నారు.



జిల్లాలో వయోధికుల రక్షణ,నిరాదరణ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను, మెట్ పల్లి డివిజన్ పరిధి లో సేవలను అందిస్తున్న సీనియర్ సిటీజన్స్ డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,డివిజన్ కార్యవర్గ ప్రతినిధులను ఆర్డీవో అభినందించారు.సీనియర్ సిటిజెన్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల,మెట్ పల్లి,కోరుట్ల డివిజన్ లో వయోవృద్ధుల కేసుల పరిష్కారంలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా జగిత్యాల జిల్లా నిలిచిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వయోవృద్ధుల చట్టం పకడ్బందీగా అమలుకు జిల్లా కలెక్టర్లకు,పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. కోటి రూపాయల నిధులతో జగిత్యాల జిల్లా కేంద్రంలో చేపట్టిన వృద్దాశ్రమ నిర్మాణం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు తెలిపారు. వయోవృద్ధుల చట్టం లోని అంశాలను వివరించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి, ,మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి, మద్దెనపల్లి స్వామి,డివిజన్, మండలాల ,గ్రామాల సీనియర్ సిటిజెన్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లాలో విషజ్వరాలు

**వైద్యయంత్రాంగం అప్రమత్తం**


**నల్గొండ :** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విష జ్వరాలతో ప్రజలు బాధ పడుతున్నారు. జిల్లా ఆసుపత్రిలో ఒకటి రెండు డెంగ్యూ కేసులతోపాటు చికెన్ గున్యా, టైఫాయిడ్ రోగాలతో ప్రజలుకు హడలెత్తిస్తున్నాయి.జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ తెలిపిన వివరాలు ప్రకారం వారం పది రోజులైనా తగ్గని జ్వరంతోరోగులంతాఆసుపత్రిలోకిక్కి పోతున్నారని వారికి ఎప్పటికప్పుడు వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని అన్నారు. సిబ్బంది కొరతకారణంగాఇబ్బందులు తప్పడం లేదని తెలిపారు.. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రితో పాటుగా ప్రభుత్వ వైద్య కళాశాల కూడా ఏర్పాటు చేశారు. కానీ సిబ్బంది కొరత ఎక్కువగా వేధిస్తుందని అధికారులు తెలిపారు. రోజురోజుకు రోగులు పెరుగుతుండడంతో ప్రత్యేక వసతి బెడ్లను కూడా ఏర్పాటు చేశామన్నారు. రక్త నమూనాలు పరీక్షలు చేసే కౌంటర్ వద్ద బారులు తీరారు రోగులు.ప ది రోజులైనా కూడాజ్వరంతగ్గక పోవడంతో డెంగ్యూ పరీక్షలు చేయించుకోవడంతో అత్యధికంగా జ్వరాలతో కేసులు నమోదు అవుతున్నాయి. జిల్లాలోని వివిధ మండలాల్లో ఇప్పటికే వైద్యాధికారులను అప్రమత్తం చేసారు. గతంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో డెంగ్యూ కేసులతో ఒకరు మాత్రం మరణించడం జరిగింది. నాలుగు రోజుల క్రితం తుర్కపల్లి మండలంలో 16 సంవత్సరాల యువకుడు డెంగ్యూతో మరణించాడు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశామని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. కానీ రోగులు కూడా అప్రమత్తంగా ఉండాలి. ఇంటి వద్ద నీటి నిల్వలులేకుండాచూసుకోవాలి. అంతేకాకుండా పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని వారన్నారు. డెంగ్యూ వ్యాధితో చాలామంది వైద్యం చేయించుకొని నయం కావడం జరిగిందని ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే చికిత్స చేయించుకోవాలని అన్నారు.

## ఉక్రెయిన్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి మోడీ నివాళులు..

**హైదరాబాద్ :** భారత ప్రధాని మోడీ ఉక్రెయిన్‌లో పర్యటిస్తున్నారు ఒక రోజు పర్యటన నిమిత్తం ఆయన ఉక్రెయిన్‌కు చేరుకున్నారు. రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య సుదీర్ఘకాలంగా యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రధాని ఉక్రెయిన్ పర్యటనకు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జలెన్‌స్కీతో సమావేశంలో ప్రధాని మోదీ ఏం మాట్లాడుతారనే దానిపై ప్రస్తుతం సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. ఉదయం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌కు చేరుకున్న మోడీకి అక్కడి భారత సంతతి పౌరులు ఘన స్వాగతం పలికారు. మువ్వన్నెల జెండాలను ప్రదర్శిస్తూ ప్రధానితో కరచాలనం చేసేందుకు పోటీపడ్డారు.

# వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

**జయశంకర్ భూపాలపల్లి :** వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరీక్షలు పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు. అంటువ్యాధులు నియంత్రణ చర్యలపై శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్యాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ నుండి డిసెంబర్ వరకు 27 కేసులు నమోదు అయ్యాయని, మళ్ళీ అదే నెలల్లో వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలతో వైద్యాధికారులు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి రోజు వ్యాధులు నమోదుపై నివేదికలు అందచేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. రానున్న రోజులు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించే అవకాశం ఉందని సమయ పాలన పాటించాలని స్పష్టం చేశారు. పంచాయతీ, మున్సిపల్ ప్రాంతాల్లో మురుగునీటి నిల్వలున్న ప్రాంతాలను గుర్తించి దోమలు వ్యాప్తి జరుగకుండా టెమో పాస్ మందు స్ప్రే చేయాలని తెలిపారు. ఎలీసా పరీక్ష తదుపరి మాత్రమే డెంగీ వ్యాధి నిర్ధారణ చేయాలని అన్నారు. తక్షణమే ప్రాథమిక, కమ్యూనిటీ ఆసుపత్రుల్లో ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించాలని, అనుమానిత కేసులకు ఎలీసా పరీక్షలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 47 ప్రైవేట్ ఆసుపత్రులున్నాయని, వైద్య పరీక్షలు తనిఖీ చేయాలని ఆదేశించారు. అనవసరపు పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 225 అనుమానిత కేసులకు పరీక్షలు నిర్వహించామని వాటిలో 9 డెంగీ, 2 మలేరియా కేసులు గుర్తించినట్లు తెలిపారు. ప్రాథమిక దశలో వ్యాధి



గుర్తించడం వల్ల తక్షణమే వైద్య సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని తద్వారా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

డెంగీ నమోదు జరిగిన ప్రాంతాల్లో సమీపంలోని 50 ఇళ్ల వరకు పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. మంగళ, శుక్రవారాల్లో క్రమం తప్పక డ్రై డే కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలని, డ్రై డే కార్యక్రమాలు నిర్వహణలో లార్వా విచ్చిన్నం చేయు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలు,పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా జరగాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లోని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు ఆహ్లాదకరమైన. మొక్కలు నాటాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్, ఉప జిల్లా వైద్యాధికారి డా కొమురయ్య, డా శ్రీదేవి, డా రవి రాథోడ్, ఉమాదేవి, ప్రమోద్, ప్రొగ్రామ్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ నోటిఫికేషన్ పకడ్బందీగా విడుదల చేయాలి

**పెద్దపల్లి :** ఎన్టిపిసి లోని తెలంగాణ పవర్ ప్లాంట్ స్టేజి 2 యాష్ డైక్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ నోటిఫికేషన్ పకడ్బందీగా విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్ లో ఎన్టిపిసి భూ సేకరణ పై సంబంధిత అధికారులతో సమావేశాన్ని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అంతర్గాం మండలం మొగల్ పహాడ్ గ్రామంలో తెలంగాణ పవర్ ప్లాంట్ స్టేజి 2 యాష్ డైక్ నిర్మాణానికి అవసరమైన 600 ఎకరాల భూసేకరణ కోసం నోటిఫికేషన్ భూ సేకరణ చట్టం 2013 ప్రకారం విడుదల చేయాలని కలెక్టర్ సూచించా రు. ఎన్టిపిసి ద్వారా టోపోగ్రాఫి కల్, జియో టెక్నికల్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో ఇప్పటివరకు ఎన్టిపిసి సేకరించిన 9543 ఎకరాల




భూమి మ్యూటేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య , సహాయ సంచాలకులు సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి..



**రాజన్న సిరిసిల్ల :** జిల్లాలో గంజాయి విక్రయించిన సాగు చేసిన, రవాణా చేసిన సేవించిన వారి సమాచారం ఆర్ఎస్.. ఎన్ ఏ బి. 8712656392 నంబర్ కి అందించలని జిల్లా ఎస్పీ తెలిపారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో గంజాయి, మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని డిఎస్పీ, సిఐ లతో కలసి ప్రారంభించిన జిల్లా ఎస్పీఈ ప్రచార రథం పట్టణ పరిధిలో ప్రధాన కూడళ్ల వద్ద , విధుల వెంబడి తిరుగుతూ గంజాయి, మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. గంజాయి రహిత జిల్లాగా మార్చడాని జిల్లా పోలీస్ విస్తృత కార్యక్రమలు చేపడుతూ ప్రజల్లో అవగాహన కల్పింస్తుదని, జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు, నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుదన్నారు. జిల్లాలో విస్తృతంగా గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు చేస్తూ గంజాయి సేవించే వారిని, వారికి గంజాయి అందిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామని, గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్నవారికి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఏర్పాటు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో గంజాయి విక్రయించిన, సాగు చేసిన, రవాణా చేసిన సేవించిన వారి సమాచారం 8712656392 నంబర్ కి అందించలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంజరుగుతుదని,గంజాయి కి అలవాటు పడిన వారిని పోలీస్ డి ఆడిక్షన్ సెంటర్ లో కౌన్సెలింగ్ కోసం పై నంబర్ ని సంప్రదించవచ్చుని జిల్లా ఎస్పీ తెలిపారు.

## జాగ్రత్తరాబితల్లీ



క్షణ క్షణం పోరాటమే,,
ఈ జీవితం.. నేర్చుకో,,
బ్రతికేందుకు,చదువొక్కటేనా..
కర్రసాము కత్తి సామూ,
ఆత్మరక్షణ కోసం, అన్నీ నేర్చుకో..
దారిలో.. పూలను చూస్తూ,,
పులకరించకు..మబ్బులను చూస్తూ తేలిపోకు, పక్షులను చూస్తూ ఎగరబోకు..
నేలన ముళ్ళు ఉంటాయ్..
కస్సుమని గుచ్చుకుంటాయి..
దారంతా పొదల మాటున,
విషనాగులు దాగుంటాయ్,,
కాటేయ చూస్తుంటాయ్..
కర మృగాలుంటాయ్,,
దాడి చేయ కాచుకుంటాయ్..
మరి ముఖ్యంగా, మనుషులుంటారు..
గుండె నిండా విషమేదో నిండి ఉంది..ఈర్ష్య అసూయా అక్కసు లేవో, ముసిరి ఉన్నాయ్..
మనిషంటే ప్రేమ స్నేహమనే,
ఎరుక మరిచారు..జాగ్రత్త బుజ్జమ్మా..
మరో ముఖ్యమైన సంగతి..నీ చుట్టూ మృగాళ్లు, మగాళ్ళు ఉన్నారు..
మనసును ముక్కలు చేస్తూ,,
మనిషిని ఛిద్రం చేస్తూ, మనసుని, మనిషిని,, నిర్దాక్షిణ్యంగా, చంపేస్తారు...శవానికిక్కడ ఏ మర్యాదా లేదు..దానికి కులం ఉంది, పరపతి ఉంది..అందం అర్హతా ఉన్నాయ్..పంట బోదెల్లో, చెరుకు తోటల్లో,మామిడి తోపుల్లో,
వేలాడే శవాలపై,సాటి మనిషి స్పందన కరువే...ఏదేమైనా కాని నువ్,,ఆడపిల్లవి కదా,,జాగ్రత్త రా చిన్నీ...అవసరమైతే,,చంపేయ్ రా..నిన్ను నువ్వు కాపాడుకో.

**తిరుమల శంకర్**
**జగిత్యాల శాసనసభ న్యూస్ ప్రతినిధి**

## ఏసీబీ వలలో డిప్యూటీ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్

**హైదరాబాద్, ఆగస్టు 23(శాసన సభ ):**



ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి చిక్కారు. లంచం తీసుకుంటూ హైదరాబాద్ నారాయణగూడ సర్కిల్ కు చెందిన డిప్యూటీ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ బి.వసంత ఇందిర రెడ్ హ్యాండెంట్ గా ఏసీబీకి పట్టుబడ్డారు వ్యాపారి వద్ద నుంచి రూ.35 వేలు లంచం తీసుకుంటూ ఓ వాణిజ్య పన్నుల శాఖ అధికారిణి అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. అబిడ్స్?లోని కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో స్టేట్ టాక్స్ ఆఫీసర్?గా పనిచేస్తున్నబి. వసంత ఇందిరా రెండు రోజుల క్రితం నారాయణగూడ ప్రాంతానికి చెందిన ఓ వ్యాపారికి జీఎస్టీ పెండింగ్?లో ఉందంటూ, నోటీసులు జారీ చేశారని ఏసీబీ డీఎస్పీ కె.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జీఎస్టీ చెల్లింపుతో పాటు భవిష్యత్?లో అతని వ్యాపారానికి ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా ఉండాలంటే, రూ.50 వేలు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారన్నారు. చివరకు రూ.35వేలకు ఒప్పందం కుదిరిందని, అయితే లంచం ఇవ్వడం ఇష్టంలేని వ్యాపారి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అబిడ్స్?లోని కార్యాలయంలో రూ.35 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్?హ్యాండెడ్?గా పట్టుకున్నారు. అధికారిణి ఇందిరాపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

## మోసాల ముఠా అరెస్టు

**రాచకొండ:** అమాయక ప్రజలను మోసం చేస్తూ కోట్లు గడిస్తున్న ఆరుగురు రు ముఠా సభ్యులు కీసర, మల్కాజ్ గిరి ఎస్వోటీ పోలీసులు అరెస్ట్ చేసారు. రాచకొండ పీసీ సుధీర్ బాబు కేసు వివరాలు వెల్లడించారు. ?? తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇప్పిస్తామని మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు చేసామని అన్నారు. ??తెలంగాణ ప్రభుత్వ సలహా దారుడు వెం నరేందర్ రెడ్డి పేరుతో ముఠా మోసాలకు పాల్పడుతుంది. సమాజంలో పెద్దమనుషులుగా చలామణి అవుతూ మోసాలకు పాల్పడుతున్నారు ముఠా సభ్యులు. 2021 సంవత్సరంలో ఏ 1 సురేందర్ రెడ్డి క్రికెట్ బెట్టింగ్ లో నేరడ్ మెట్ పీస్ లో అరెస్ట్ అయిన వ్యక్తి. నిందితుల వద్ద నుండి ఒక లక్ష 97 వెలు రూపాయలు నగదు, 8 మొబైల్స్ ఫోన్స్, డూప్లికేట్ ఆర్డీవో కీసర స్టాంప్స్, మరియు ఫేక్ డబుల్ బెడ్రూం అలాట్మెంట్స్ కాపిస్ 98 పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. నవంబర్ 2022 సంవత్సరంలో నుండి మొదలైన డబుల్ బెడ్స్ రూమ్ మోసాలు.

# బిజినెస్

# 27 నుంచి ప్రీమియర్ ఎనర్జీస్ ఐపీఓ

## దేశ జీడీపీపై షాకింగ్ న్యూస్




ఏప్రిల్-జూన్ త్రైమాసిక వృద్ధి రేటును ఈ నెలాఖరులో ప్రకటించనున్నారు. ఈ ప్రకటనకు ముందు రేటింగ్ ఏజెన్సీ ఐసీఆర్ఏ (ఇన్వెస్ట్‌మెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ) భారతదేశ వృద్ధి రేటుకు సంబంధించిన అంచనాను తెలిపింది. 2024-25 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉండదని ఐసీఆర్ఏ నివేదిక చెబుతోంది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత ఆర్థిక వృద్ధి 6 శాతానికి తగ్గుతుందని రేటింగ్ ఏజెన్సీ అంచనా వేసింది. అంతకుముందు.. జనవరి-మార్చి త్రైమాసికంలో ఆర్థిక వృద్ధి 7.8 శాతంగా ఉండగా.. ఏప్రిల్-జూన్ 2023లో దేశ వృద్ధి రేటు 8.2 శాతంగా ఉంది. అటువంటి పరిస్థితిలో.. ఈ అంచనా సరైనదని రుజువైతే.. ఇది 6 త్రైమాసికాలలో కనిష్ట స్థాయి అవుతుంది. అయితే.. మొదటి త్రైమాసికంలో క్షీణించినప్పటికీ మిగిలిన త్రైమాసికాల్లో జీడీపీ వృద్ధి వేగవంతమవుతుందని ఏజెన్సీ తెలిపింది. 2024-25లో భారతదేశ వృద్ధి రేటు 6.8 శాతంగా ఉంటుందని, ఇది 2023-24లో 8.2 శాతం కంటే చాలా తక్కువగా ఉంటుందని ఐసీఆర్ఏ అంచనా వేసింది. ఇటీవల ఆర్బీఐ కూడా తమ అంచనాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.2 శాతం వృద్ధి రేటును అంచనా వేసింది. ఈ ఏడాది దేశ వృద్ధి రేటు 6.5 నుంచి 7 శాతం మధ్యలో ఉండొచ్చని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఎఫ్ఐసీసీ, ఐఎమ్ఎఫ్ ఈ ఏడాది 7 శాతం వృద్ధి రేటును అంచనా వేశాయి. ప్రపంచ బ్యాంకు వృద్ధి రేటు 6.6 శాతం, మోర్గాన్ స్టాన్లీ 6.8 శాతం, డెలాయిట్ 7 నుంచి 7.2 శాతంగా తమ అంచనాలను ప్రకటించాయి. మొదటి త్రైమాసికంలో ప్రభుత్వ వ్యయం తగ్గడం, పట్టణ వినియోగదారుల డిమాండ్ తగ్గదల కారణంగా ఆర్థిక వృద్ధిరేటు తగ్గే అవకాశం ఉంది. ఆగస్టు 30న, జూన్ త్రైమాసికానికి సంబంధించిన అధికారిక వృద్ధి రేటు డేటాను వీశ్రా× విడుదల చేస్తుంది. ఆర్బీఐ వినియోగదారుల విశ్వాస సూచిక ప్రకారం.. పట్టణ వినియోగదారుల విశ్వాసంలో గణనీయమైన క్షీణత ఉంది. అదే సమయంలో .. గతేడాది బలహీనమైన రుతుపవనాల దీర్ఘకాలిక ప్రభావాల వల్ల గ్రామీణ సెంటిమెంట్‌ల మెరుగుదలకు ఆటంకం కలిగించాయి.

## 156 రకాల ఔషధాల పై కేంద్రం నిషేధం



రోగులకు ముప్పుతెచ్చే అవకాశం ఉందనే కారణంతో కేంద్ర ప్రభుత్వం 156 రకాల ఔషధాలను నిషేధించింది. వీటిని ప్రధానంగా జ్వరం, జలుబు, నొప్పులు, ఎలర్జీలకు మందులుగా వాడుతుంటారు. స్థిర మోతాదులో రెండు, అంతకంటే ఎక్కువ క్రియాశీల ఔషధ పదార్థాలను కలిపి వాడే మందులను (కాంబినేషన్ డ్రగ్స్‌ను) కాక్‌టెయిల్ డ్రగ్స్ అని కూడా వ్యవహరిస్తారు. ఎసెక్లోఫెనాక్ 500 ఎంజీ ం పారాసెటమాల్ 125 ఎంజీ మాత్రలను, మెఫెనమిక్ యాసిడ్ ం పారాసెటమాల్ ఇంజెక్షన్, సెట్రిజెన్ హెచ్‌సీఎల్ం పారాసెటమాల్ం ఫినైలెఫ్రైన్ హెచ్‌సీఎల్, లెవొసెట్రిజిన్ం ఫినైలెఫ్రైన్ హెచ్‌సీఎల్ం పారాసెటమాల్ వంటివి నిషేధిత మందుల జాబితాలో ఉన్నాయి. ఈ మేరకు ఈ నెల 12 న నోటిఫికేషన్ విడుదలైంది. సురక్షితమైన ప్రత్యామ్నాయ మందులు ఉండగా ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ (ఎఫ్‌డీసీ) ఔషధాలను వాడటం ప్రమాదాన్ని ఆహ్వానించడమే అవుతుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.




హైదరాబాద్‌కు చెందిన సోలార్ సెల్స్, మాడ్యూళ్ల తయారీ సంస్థ ప్రీమియర్ ఎనర్జీస్ తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ఈ నెల 27న ప్రారంభమై 29న ముగియనుంది. ఐపీఓ ద్వారా రూ.2,830 కోట్ల వరకు సమీకరించనున్న కంపెనీ.. ఇష్యూ ధరల శ్రేణిని రూ.427-450గా నిర్ణయించింది. ఈ ఐపీఓలో పెట్టుబడి పెట్టాలనుకునే రిటైల్ మదుపరులు కనీసం రూ.14,850 విలువ చేసే 33 షేర్ల కొనుగోలు కు బిడ్ వేయాల్సి ఉంటుంది. బిడ్ సైజును 33 షేర్ల చొప్పున పెంచుకునే వీలుంటుంది. ఐపీఓలో భాగంగా కంపెనీ రూ.1,291.4 కోట్ల తాజా ఈక్విటీని జారీ చేయడంతో పాటు ప్రస్తుత ప్రమోటర్, వాటాదారులకు చెందిన రూ.1,539 కోట్ల విలువైన 3.42 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) పద్ధతిన విక్రయించనున్నట్లు కంపెనీ ఎండీ చిరంజీవ్ సింగ్ సలూజా, చీఫ్ గ్రోత్ ఆఫీసర్ అడపా శ్రీనివాస్ తెలిపారు. తాజా ఈక్విటీ జారీ ద్వారా సమకూరే నిధుల్లో రూ.968.6 కోట్లను కంపెనీ తన అనుబంధ విభాగమైన ప్రీమియర్ ఎనర్జీస్ గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ లో పెట్టుబడిగా పెట్టనుందని తెలిపారు. ఈ అనుబంధ విభాగం హైదరాబాద్‌లో నిర్మిస్తున్న 4 గిగావాట్ సోలార్ పీవీ టాప్‌కాన్ సెల్, 4 గిగావాట్ సోలార్ పీవీ టాప్‌కాన్ మాడ్యూల్ తయారీ ప్లాంట్ కోసం ఈ నిధులను వినియోగించుకోనుంది. సెప్టెంబరు 3న కంపెనీ తన షేర్లను స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేసే వీలుంది. లిస్టింగ్ అనంతరం కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.20,000 కోట్లకు పైగా ఉండే అవకాశం ఉంది. సోలార్ రంగంలో 29 ఏళ్ల అనుభవం కలిగిన ప్రీమియర్ ఎనర్జీస్.. 2 గిగావాట్ల సోలార్ సెల్స్, 4.13 గిగావాట్ల సోలార్ మాడ్యుళ్ల వార్షిక ఇన్‌స్టాలేషన్ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ప్రస్తుతం కంపెనీ ఐదు తయారీ యూనిట్లను కలిగి ఉంది. ఈ సంస్థ క్లయింట్ల జాబితాలో ఎన్‌టీపీసీ, టాటా పవర్ సోలార్ సిస్టమ్స్, పానాసోనిక్ లైఫ్ సొల్యూషన్స్, మాధవ్ ఇన్‌ఫ్రా తదితర కంపెనీలున్నాయి. తన ఉత్పత్తులను భారత్‌లో విక్రయించడంతో పాటు అమెరికా, చైనా, దక్షిణకొరియా, హాంకాంగ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్, నేపాల్, మలేషియా దేశాలకు ఎగుమతి చేస్తోంది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో కంపెనీ రూ.3,143 కోట్ల ఆదాయంపై రూ.231 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది.

## డిజిటల్ చెల్లింపులతో జాగ్రత్త



భారత్‌లో డిజిటల్ స్కాంలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా, డిజిటల్ చెల్లింపుల విషయంలో ఇవి మరీ ఎక్కువవుతున్నాయి. యుపిఐ చెల్లింపులు వచ్చిన తర్వాత ప్రజలు వీటి మీద అధికంగా ఆధారపడుతున్నారు. అయితే, ఈ అప్లికేషన్ల ద్వారా జరిపే యుపిఐ చెల్లింపులు వాటిని వినియోగించేవారి భద్రతను ప్రమాదంలో పడేస్తున్నాయి. వీటి ద్వారా వినియోగదారుల ఫోన్ నెంబర్లు బహిర్గతమయ్యే ప్రమాదమున్నదనీ, మరీ ముఖ్యంగా, మహిళలు, యువతులు వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని టెక్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందుకు ఇటీవల ఒక బెంగళూరు యువతికి ఎదురైన అనుభవమే ప్రత్యక్ష ఉదాహరణ.ఐటీ నగరమైన బెంగళూరుకు చెందిన సదరు యువతి యూపీఐ ఐడీ ద్వారా తనకు ఒక వ్యక్తి నుంచి ఎదురైన వేధింపుల ఘటనను సామాజిక మాధ్యమంలో పంచుకున్నది. ఒక ఏడాది క్రితం తన యూపీఐ ఐడీతో పాటు గూగుల్‌పే స్కానర్‌తో ఒక ట్వీట్‌ను అప్‌లోడ్ చేసింది. అయితే, ఆ యూపీఐ ఐడీ ద్వారా ఒక 44 ఏండ్ల వ్యక్తి ఆమె నెంబర్‌ను పొందాడు. ఇక అప్పటి నుంచి సదరు యువతికి డబ్బు, సందేశాలతో పాటు అతని నగ చిత్రాలనూ పంపటం ప్రారంభించాడు. ఈ విషయాన్ని బాధిత యువతి ట్వీట్‌లో వెల్లడించింది. తన బాధను పంచుకున్నది. తనను వేధిస్తున్న వ్యక్తిని ఎన్ని సార్లు బ్లాక్ చేస్తున్నా.. కొత్త ఖాతాను తెరచి మరీ తనకు సందేశాలను పంపుతున్నాడని వాపోయింది. ఆ వ్యక్తి ఫోటో, పేరు, ఫోన్ నెంబర్, ఆయన నివాసం ఉండే ప్రాంతం వంటి వివరాలను షేర్ చేసింది. అయితే, ఇది ఒక్క ఘటనే కాదనీ, దేశవ్యాప్తంగా డిజిటల్ మార్కెట్ ద్వారా ఎందరో యువతులు, మహిళలు ఇలాంటి వేధింపులనే ఎదుర్కొంటున్నారని సామాజికవేత్తలు చెప్తున్నారు. 2016లో దేశంలో అందుబాటులోకి వచ్చిన యూపీఐ చెల్లింపులు.. క్రమక్రమంగా వేగం పుంజుకున్నాయి. ప్రజలు వీటి మీద ఆధారపడటం ఎక్కువైంది. దీంతో ప్రత్యక్ష నగదు చెల్లింపులకు దూరమైన ప్రజలు.. డిజిటల్ సౌకర్యానికి అలవాటు పడిపోయారు. అయితే, ఇదే వారిని ప్రమాదంలోకి నెట్టేస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు.


## మార్కెట్లోకి ఆడి సరికొత్త క్యూ8



ఆడి ఇండియా మార్కెట్లోకి సరికొత్త ఆడి క్యూ8 విడుదల చేసింది. ఈ కారు ప్రారంభ ధర రూ.1,17,49,000 (ఎక్స్‌షోరూమ్). 3.0 లీటర్ టీఎఫ్ఎస్ఐ ఇంజన్‌తో కూడిన ఈ కారు కేవలం 5.6 సెకన్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది.ఆర్21 గ్రాఫైట్ గ్రే అల్లాయ్ వీల్స్, 360 డిగ్రీ వ్యూ కెమెరా, 4-జోన్ క్లైమెట్ కంట్రోల్ సిస్టమ్‌తో కూడిన ఈ కారు నాలుగు రంగుల్లో అందుబాటులో ఉంటుంది. ఈ ఏడాది పండగ సీజన్‌లో కంపెనీ విక్రయాలు 50 వేల మార్కును అధిగమిస్తాయని అంచనా వేస్తున్నట్లు ఆడి ఇండియా హెడ్ బల్బీర్ సింగ్ థిల్లాన్ వెల్లడించారు. జూ హీరో మోటోకార్ప్ మార్కెట్లోకి సరికొత్త హీరో గ్లామర్ 2024ను తీసుకువచ్చింది. ఆల్ న్యూ కలర్ ట్రిమ్, బ్లాక్ మెటాలిక్ సిల్వర్‌తో కూడిన ఈ బైక్‌ను కంపెనీ బ్రాండ్ అంబాసిడర్ రామ్ చరణ్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రంజివిజిత్ సింగ్ విడుదల చేశారు. నెక్ట్స్ జెనరేషన్ లైట్‌వెయిట్ కాంపాక్ట్ ఫ్యూచరిస్టిక్ హై-పెర్ఫార్మెన్స్ ఇంజన్, ఐజీఓ అసిస్ట్, డబుల్ హెల్మెట్ స్పేస్‌తో ఈ స్కూటర్‌ను తీసుకువచ్చింది. 113.3 సీసీ, సింగిల్ సిలిండర్, 4 స్ట్రోక్ ఇంజన్ ఈ స్కూటర్ ప్రత్యేకతలు. డ్రమ్, డ్రమ్ అల్లాయ్, డ్రమ్ ఎస్ఎక్స్‌సీ, డిస్క్ ఎస్ఎక్స్‌సీ వేరియంట్లలో అందుబాటులో ఉండనున్న జుపీటర్ 110 ప్రారంభ ధర రూ.73,700.

# ఇంగ్లండ్, భారత్.. పూర్తి షెడ్యూల్ ఇదే!

# స్పోర్ట్స్



వచ్చే ఏడాది భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య జరగనున్న మ్యాచ్‌ల షెడ్యూల్‌ను ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) ప్రకటించింది. భారత పురుషుల, మహిళల జట్లు జూన్ 2025లో ఇంగ్లాండ్‌లో పర్యటించనున్నాయి. పురుషుల జట్టు జూన్ 20 నుండి ఆగస్టు 4, 2025 వరకు ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను ఆడనుండగా, మహిళల జట్టు జూన్ 28 నుండి జూలై 12 వరకు ఐదు టెస్ట్ మ్యాచ్‌లలో పాల్గొంటుంది. దీంతో పాటు ఈసీబీ చారిత్రాత్మక మ్యాచ్‌ని ప్రకటించింది. ఇది భారత్, ఇంగ్లండ్ మహిళల జట్ల మధ్య జరగనుంది. క్రికెట్ మక్కా లార్డ్స్ మైదానం ఈ మ్యాచ్‌కు వేదిక కానుంది. 2026లో భారత్ ఇంగ్లండ్‌లో వన్-ఆఫ్ మ్యాచ్ కోసం పర్యటిస్తున్నప్పుడు లార్డ్స్ తన తొలి మహిళల టెస్టు మ్యాచ్‌కు ఆతిథ్యం ఇస్తుందని ఈసీబీ తెలిపింది. లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్ 210 ఏళ్ల చరిత్రలో మహిళల టెస్టు నిర్వహించడం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్ 2026 వేసవిలో జరుగుతుంది. లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్ 1814లో స్థాపించబడింది. అయితే మొదటి అంతర్జాతీయ మ్యాచ్ 21 జూలై- 23 జూలై 1884 మధ్య జరిగింది. దీంతో పాటు వెస్టిండీస్‌తో జరిగే షెడ్యూల్‌ను కూడా ఈసీబీ ప్రకటించింది. వెస్టిండీస్ మహిళల, పురుషుల జట్లు సంయుక్తంగా పర్యటించనున్నాయి. దీంతో పాటు జింబాబ్వేతో మే 22 నుంచి మే 25 వరకు నాటింగ్‌హామ్‌లో ఏకైక టెస్టు మ్యాచ్ జరగనుంది. జూన్ 20 నుంచి 24 వరకు లీడ్స్‌లో ఇంగ్లండ్‌తో టీమిండియా తొలి టెస్టు మ్యాచ్ ఆడనుంది. దీని తర్వాత భారత జట్టు రెండవ మ్యాచ్ జూలై 2-6 వరకు బర్మింగ్‌హామ్‌లో జరుగుతుంది. జూలై 10-14 వరకు లార్డ్స్‌లో మూడో టెస్టు, జూలై 23-27 వరకు మాంచెస్టర్‌లో నాలుగో టెస్టు జరగనుంది. పురుషుల జట్టు చివరి మ్యాచ్ జూలై 31 నుండి జూలై 4, 2025 వరకు ది ఓవల్‌లో జరుగుతుంది. ఐదు మ్యాచ్‌ల టీ-20 సిరీస్‌తో మహిళల జట్టు పర్యటన ప్రారంభం కానుంది. ఆ తర్వాత మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. భారత మహిళల జట్టు తన మొదటి మ్యాచ్‌ని నాటింగ్‌హామ్‌లో 28 జూన్ 2025న ఆడనుంది. రెండో మ్యాచ్ జూలై 1న బ్రిస్టల్‌లో, మూడో మ్యాచ్ జూలై 4న ఓవల్‌లో, నాలుగో మ్యాచ్ జూలై 9న మాంచెస్టర్‌లో, ఐదవ మ్యాచ్ జూలై 12న ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగుతాయి. ఆ తర్వాత మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. మొదటి మ్యాచ్ జూలై 16న సౌతాంప్టన్‌లో, రెండవది జూలై 19న లార్డ్స్‌లో, మూడో మ్యాచ్ జూలై 22న దర్హామ్‌లో జరుగుతుంది.

## టీమిండియాలోకి మళ్లీ వస్తా!




'ఉమ్రాన్ మాలిక్' గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తరఫున ఆడుతూ ఫాస్టెస్ట్ బంతిని విసిరిన ఈ 'కశ్మీర్ ఎక్స్‌ప్రెస్' అందరి దృష్టిని ఆకర్షించాడు. 157 కిమీ వేగంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన బంతిని ఉమ్రాన్ సంధించాడు. ఐపీఎల్ ప్రదర్శనతో 2022లో భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు. 10 వన్డేలు, 8 టీ20లు ఆడిన అతడు గాయాలతో జట్టుకు దూరమయ్యాడు. గాయాల నుంచి కోలుకొని మ్యాచ్‌లకు సిద్ధమయ్యాడు. ఈలోగా డెంగీ బారినపడ్డాడు. డెంగీ నుంచి కూడా కోలుకొని ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. సెప్టెంబర్ 5 నుంచి దులీప్ ట్రోఫీ ప్రారంభం కానుంది. రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వంలోని టీమ్ సీలో ఉమ్రాన్ మాలిక్ ఆడనున్నాడు. దులీప్ ట్రోఫీకి సిద్ధమవుతున్న ఉమ్రాన్ తాజాగా మాట్లాడుతూ.. 'నేను ఇప్పుడు బాగున్నాను. గాయాలు, డెంగీ నుంచి పూర్తిగా కోలుకున్నా. దులీప్ ట్రోఫీపై దృష్టిపెట్టా. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ప్రాక్టీస్ చేస్తున్నా. తప్పకుండా భారత జట్టులోకి మళ్లీ వస్తా. అందుకు ఈ సీజన్‌ను వినియోగించుకుంటా. దులీప్ ట్రోఫీ మా జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమవుతున్నా' అని చెప్పాడు. ఉమ్రాన్ మాలిక్ ఐపీఎల్ 2022లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తరఫున ఆడుతూ ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బందిపెట్టాడు. లీగ్ దశలో సన్‌రైజర్స్ ఆడిన అన్ని మ్యాచ్‌ల్లోనూ ఉమ్రాన్ 'ఫాస్టెస్ట్ డెలివరీ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. 14 మ్యాచ్‌లలో 22 వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత ఇబ్బందిపడిన ఉమ్రాన్.. ప్రధాన బౌలర్‌గా మాత్రం మారలేదు. పేస్ బాగున్నా భారీగా పరుగులు ఇస్తుండడం అతడికి ప్రతికూలంగా మారింది. 2024లో కేవలం ఒక్క మ్యాచ్‌లో మాత్రమే ఆడాడు.

## యూట్యూబ్‌లో రొనాల్డో తుఫాను



ఆధునిక ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో ప్రముఖ సామాజిక మాధ్యమం యూట్యూ బ్‌లో పెనుతుఫాను సృష్టిస్తున్నా డు. ఈ వేదికలోకి అరంగేట్రం చేసిన గంటల్లోపే రికార్డు స్థాయి 'సబ్‌స్క్రిప్షన్స్'తో యూట్యూబ్ మోత మోగిపోతోంది. బుధవారం యూట్యూబ్‌లోకి 'యువర్ క్రిస్టియానో' అనే పేరుతో చానెల్‌ను క్రియేట్ చేసిన రొనాల్డో.. కేవలం 90 నిమిషాల్లోనే 10 మిలియన్ సబ్‌స్క్రిప్షన్స్ (కోటి మంది)ను దాటాడు. యూట్యూబ్ చరిత్రలో ఇంత వేగంగా 10 మిలియన్ సబ్‌స్క్రైబర్స్‌ను దాటిన చానెల్ మరొకటి లేదు. దీంతో యూట్యూబ్ అతడికి 'గోల్డెన్ బటన్'ను అందించింది. ఇందుకు సంబంధించిన వీడియోనూ అతడు తన ట్రేడ్ మార్క్ సెలబ్రేషన్ 'సూ'ను పోలినట్టుగా 'థాంక్యూ సూ..బ్‌స్క్రైబర్స్' అని పోస్ట్ చేయగా అదీ రికార్డులు బద్దలు కొడుతోంది. ఇక తనకు కాబోయే భార్యను పరిచయం చేస్తూ చేసిన వీడియోతో యూట్యూబ్ అల్లకల్లోలమే అయింది. 12 గంటల్లోనే అతడి సబ్‌స్క్రైబర్స్ సంఖ్య ఏకంగా 10 మిలియన్స్ (పది కోట్లు) దాటేసింది. యూట్యూబ్‌లో పది కోట్ల సబ్‌స్క్రిప్షన్స్ ఉన్న చానెల్‌కు 'డైమండ్ బటన్'ను అందజేస్తారు. ఇదిలా ఉండగా రొనాల్డో అభిమానుల దెబ్బకు ప్రముఖ అమెరికన్ ఇన్‌ఫ్లూయెన్సర్, వ్యాపారవేత్త అయిన మిస్టర్ బీస్ట్ యూట్యూబ్‌లో నమోదు చేసిన రికార్డులన్నీ చెల్లాచెదురవుతున్నాయి. 10 మిలియన్స్ సబ్‌స్క్రిప్షన్స్ అయ్యేందుకు బీస్ట్‌కు 132 రోజులు అవసరమైతే రొనాల్డో దానిని కేవలం 12 గంటల్లోనే అందుకున్నాడు. ప్రస్తుతం బీస్ట్‌ను 311 మిలియన్స్ (31.1 కోట్లు) మంది అనుసరిస్తుండగా రొనాల్డో (ఇప్పటికే 22 మిలియన్స్ దాటింది) అభిమానులు ఇదే ఊపు కొనసాగిస్తే మరికొన్ని గంటల్లోనే అతడు ఆ రికార్డునూ ఊదిపారేసే అవకాశముంది.

# రామ్ చరణ్‌కు ఇష్టమైన సినిమా



'మెగా పవర్ స్టార్' రామ్ చరణ్ ఇటీవల ఓ జాతీయ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలోని ర్యాపిడ్ ఫైర్‌లో పలు ప్రశ్నలు అడగ్గా.. చరణ్ సమాధానాలు ఇచ్చారు. ఈ క్రమంలో తనకు ఇష్టమైన సినిమా మగధీర అని చెప్పారు. 'ఆరెంజ్, రంగస్థలం చిత్రాలంటే నాకు ఇష్టం. మగధీర నా ల్యాండ్‌మార్క్ మూవీ. చాలామంది అభిమానులకు ఈ సినిమా అంటేనే చాలా ఇష్టం. అందుకే నేను కూడా మగధీర పేరే చెబుతా' అని అన్నారు. మీకు ఇష్టమైన హీరోయిన్ ఎవరనే ప్రశ్నకు.. ఒకరి పేరు ఎలా చెప్పగలను అని రామ్ చరణ్ పేర్కొన్నారు. ఈతరం హీరోయిన్స్‌లో మాత్రం సమంత అంటే ఇష్టం అని చెప్పారు. ఇష్టమైన హీరో పేరు అడగ్గా.. కోలీవుడ్ స్టార్ సూర్య పేరు చెప్పుకొచ్చారు. తనకు రొమాంటిక్ కంటే యాక్షన్ సినిమాలు అంటేనే ఎక్కువగా ఇష్టం అని చరణ్ తెలిపారు. తాను కామెడీ ఎప్పుడూ చేయలేదని, బుచ్చిబాబుతో చేస్తోన్న సినిమా ఈ జానర్‌లోనే ఉంటుందన్నారు. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబుతో రామ్ చరణ్ 'ఆర్‌సీ 16' చేస్తున విషయం తెలిసిందే. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రానున్న ఈ చిత్రంను మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో తెరకెక్కుతోంది. ఇందులో చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కనిపించనున్నారు. మరోవైపు 'గేమ్ ఛేంజర్'తో చరణ్ బిజీగా ఉన్నారు. ఎస్ శంకర్ దర్శకత్వంలో పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రూపొందుతోంది.

# అన్నీ సమపాళ్లలో ఉంటేనే!



'విజయవంతమైన సినిమాల్లో భాగమవ్వాలంటే కొన్ని త్యాగాలు తప్పని సరి" అంటోంది నటి శ్రుతిహాసన్. కొన్ని కథలు వింటున్నప్పుడే సూపర్ హిట్ అని నమ్మకం కలిగినప్పుడు పాత్ర నిడివిని దృష్టిలో పెట్టుకుని ఎందుకు వదులుకోవాలని ప్రశ్నిస్తోంది. ఒకప్పటికీ ఇప్పటికీ కథల ఎంపికలో తన ఆలోచనా ధోరణి పూర్తిగా మారిందని చెబుతోంది. "నేను ఓ కథకు ఓకే చెప్పే క్రమంలో చాలా అంశాల్ని లెక్కలోకి తీసుకుంటాను. ముఖ్యంగా పాత్ర నిడివి కంటే సినిమాలో కమర్షియాలిటీ ఉందా? లేదా? అన్నది గమనిస్తా. పాత్ర నిడివిని బట్టీ జయాపజయాలు ఆధారపడి ఉంటాయని నేను అనుకోను. నేను కొన్ని సినిమాల్లో పూర్తి నిడివి ఉన్న పాత్రలు చేశా. వాటిలో ఫ్లాఫ్ అయినవి ఉన్నాయి. అలాగే చిన్న పాత్రల్లో కనిపించినప్పటికీ పెద్ద హిట్టయినవీ ఉన్నాయి. ఆ మధ్య 'సలార్' విషయంలో నా పాత్ర విషయమై ఇలాంటి ప్రశ్నలు తలెత్తాయి. నిజానికి ఆ పాత్ర విషయంలో నాకెలాంటి ఫిర్యాదులు లేవు. ఎందుకంటే ఓ మంచి వంటకం తయారవ్వాలంటే అందులో అన్నీ సమపాళ్లలో ఉండాల్సిందే. ముఖ్యంగా పెద్ద చిత్రాల విషయంలో ఏవి ఎక్కువుండాలి, ఏవి తక్కువుండాలనేది దర్శకుడు నిర్ణయం తీసుకుంటాడు. పైగా చేసేది హిట్టు చిత్రమని తెలిసినప్పుడు అలాంటి వాటిని ఎందుకొదులుకోవాలి" అని చెప్పుకొచ్చింది శ్రుతి. ప్రస్తుతం ఆమె తెలుగులో 'డెకాయిట్', తమిళంలో 'కూలీ' తదితర చిత్రాల్లో నటిస్తోంది.

# ఆ సీన్స్ పొయెటిక్‌గా ఉంటాయి

తొలినాళ్లలో విడుదలైన సవ్యసాచి, మిస్టర్ మజ్ను చిత్రాలు పెద్దగా ఆడకపోయినా.. 'ఇస్మార్ట్‌శంకర్'తో బ్లాక్‌బాస్టర్ హిట్ కొట్టేసింది నిధి అగర్వాల్.కౌంట్ కంటే కంటెంట్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ జాగ్రత్తగా సినిమాలు చేస్తున్నది ఈ అందాలనిధి. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతిలో ఉన్న సినిమాలు సామాన్యమైనవి కావు. వాటిలో ఒకటి పవన్‌కల్యాణ్ 'హరిహరవీరమల్లు' కాగా, రెండోది ప్రభాస్ 'రాజా సాబ్'. ఇద్దరు సూపర్‌స్టార్లతో ఒకేటైమ్‌లో జతకట్టి అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నది నిధి అగర్వాల్. ఇటీవల ముంబయ్‌లో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమంలో తన సినిమాల గురించి మాట్లాడింది నిధి. ' పవన్ సార్ 'హరిహరవీరమల్లు'లో రాజుల కాలంనాటి పాత్ర చేస్తున్నా. ఇందులో నా పాత్ర గమ్మత్తుగా, రొమాంటిక్‌గా ఉంటుంది. వపన్‌సార్, నేనూ కలిసి నటించిన సన్నివేశాలు పొయెటిక్‌గా ఉంటాయి. ఓల్డ్ క్లాసిక్స్ చూసిన ఫీల్ కలుగుతుంది. అలాగే.. ప్రభాస్ 'రాజా సాబ్'లో కూడా భిన్నమైన పాత్ర చేస్తున్నాను. ఈ తరహా సినిమా చేయడం ప్రభాస్‌తో పాటు నాకూ కొత్తే. ఏదేమైనా ఇద్దరు సూపర్‌స్టార్లతో కలిసి నటిస్తుండటం చాలా ఆనందంగా ఉంది' అంటూ చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.





# పెళ్ళి పీటలు ఎక్కబోతున్న మరో హీరోయిన్

మరికొద్ది రోజుల్లో శ్రావణ మాసం ముగుస్తోంది. ఈ నేపథ్యంలో ఎటు చూసిన పెళ్ళిళ్ళు, నిశ్చితార్థాల ఒకటే హడావిడి. ఈ పెళ్లిళ్లు హడావిడి టాలీవుడ్ లో కనిపిస్తోంది. ఇటీవల అక్కినేని వారసుడు నాగ చైతన్య, శోబితా దూళిపాళ్లల నిశ్చితార్థం గ్రాండ్ గా జరిగింది. త్వరలో మూడు ముళ్ల బంధంతో వైవాహిక జీవితంలోకి అడుగుపెట్ట బోతున్నారు ఈ జంట. ఇక మరో యంగ్ జోడి కిరణ్ అబ్బవరం, రహస్య గోరఖ్ ఒక్కటయ్యారు. తాజగా ఓ యంగ్ హీరోయిన్ కూడా పెళ్లి పీటలు ఎక్కబోతుంది. ఆ భామ మరెవరో కాదు మెగా ఆకాష్. నితిన్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో వచ్చిన 'లై' సినిమాతో టాలీవుడ్ లు పరిచయమయింది మెగా ఆకాష్. ఆ సినిమా అంతగా ఆకట్టు కోలేదు. రెండవ సినిమాగా వచ్చిన చల్ మోహన్ రంగా కూడా ఫ్లాప్ గా మిగిలింది. దీంతో టాలీవుడ్ లో అవకాశాలు తగ్గాయి. దాదాపు అరడజను సినిమాల్లో నటిస్తే రాజా రాజా చోర ఒక్కటే హిట్. అటు కోలీవుడ్ లోను ఒకటి అరా హిట్స్ తో సాగుతుంది అమ్ముడు కెరీర్. కాగా మెగా ఆకాష్ తన ప్రియుడుతో వైవాహిక జీవితంలో అడుగుపెట్టేందుకు నిశ్చయించుకుంది. ఆరేళ్లుగా ప్రేమలో ఉన్న మెగా ఆకాష్ ఈ గురువారం అనగా ఆగస్టు 22న ప్రియుడు సాయి విష్ణుతో నిశ్చితార్థం చేసుకుంది. ఈ మేరకు సోషల్ మీడియాలో 'నా కల నిజమైంది.